# ప్రభాత సమాచారం

https: epaper. prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శుక్రవారం | 8 నవంబర్ 2024 | ■ 11 పేజీలు





## పథకాల అమలు సమర్ధవంతంగా నిర్వహించాలి

■ పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ ■ జిల్లా అభివృద్ధికి సమన్వయంతో పని చేయాలి

■ ఎమ్మెల్యేలు, అధికారులతో జిల్లా అభివృద్ధి సమన్వయ, పరిరక్షణ కమిటీ సమీక్షా సమావేశం



## బిక్కు బిక్కున గురుకుల విద్యార్థులు

- ■ విద్యార్థులను వీడని ఫుడ్ పాయిజన్..
- ■ ఆందోళనకు గురవుతున్న విద్యార్థులు
- ■ ఆరుగురు అధికారుల సస్పెన్షన్..
- ■ అధికారుల పర్యవేక్షణ లోపం..
- ■ విద్యార్థుల పాలిట శాపం
- ■ అసౌకర్యాలతోనే ఆసుపత్రి పాలు..
- ■ పది రోజుల్లోనే ఇద్దరు విద్యార్థుల మృతి
- ■ కొలుకోని ఆశ్రమపాఠశాల విద్యార్థులు



# సం'క్షామ' హాస్టళ్లు

### దృష్టి సారించని పాలకులు



గురుకుల ఆశ్రమ పాఠశాలల్లో అధికారుల పర్యవేక్షణ నిర్వహణ లోపం విద్యార్థుల పాలిట శాపంగా మారింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గురుకులు. ఆశ్రమ పాఠశాలల్లో వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ సంఘాలతో విద్యార్థులు హడలెత్తి పోతున్నారు. గురుకుల ఆశ్రమ పాఠశాలలు అనగానే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు అందుతాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను గురుకుల. ఆశ్రమోన్నత పాఠశాలల్లో చేర్పించేందుకు ఎక్కువ మొగ్గు చూపుతున్నారు. కానీ ఈ మధ్య కాలంలో ఫుడ్ పాయిజన్ సంఘటనలు పిల్లల తల్లిదండ్రులు కలవర పడుతున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వారం వ్యవధిలో జరిగిన మూడు ఫుడ్ పాయిజన్ ఘటనల్లో 80 మంది విద్యార్థుల పైగా అస్వస్థతకు గురయ్యారు. నిర్మల్ జిల్లాలో ఓ విద్యార్థి మృతి చెందాడు. మంచిర్యాల జిల్లాలో ఫుడ్ పాయిజన్ ఘనటనలో 12మంది విద్యార్థులు ఇంకా ఆస్పత్రిలోనే చికిత్స పొందుతున్నారు. ఈ మధ్య కాలంలో గురుకుల ఆవ్రమ పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలు పిల్లల తల్లిదండ్రులను కలవర పెడుతున్నాయి.



### ముగిసిన రాష్ట్ర స్థాయి

## గిరిజన క్రీడా పోటీలు

- ■ రాష్ట్ర స్థాయి ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచిన భద్రాచలం జట్టు..
- ■ విద్యార్థులు క్రీడలతో పాటు ఉన్నత లక్ష్యం వైపు పయనించాలి..
- ■ క్రీడల్లో గెలుపు ఓటములు సహజం ■ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు
- ■ విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన కలెక్టర్, ఎమ్మెల్యే, ఐటీడీఏ పీఓ

మూడు రోజుల పాటు ఉట్నూర్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి గిరిజన క్రీడా పోటీలు గురువారం ముగిసాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు ప్రతిభను చాటారు. రాష్ట్ర స్థాయి ఓవరాల్ ఛాంపియన్ షిప్‌ను భద్రాచలం దక్కించుకోగా, ఉట్నూర్‌కు రెండవ స్థానం దక్కింది. కేబీ కాంప్లెక్స్‌లో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ రాజర్షి షా, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, ఐటీడీఏ పీఓ పాల్గొని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

## సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు కలెక్టర్ రాజర్షి షా - ఉట్నూర్‌లో సర్వే స్టిక్కరింగ్ పరిశీలన



ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేను పారదర్శకంగా చేయకపోతే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. గురువారం ఉట్నూర్ పట్టణంలోని వార్డ్ నెంబర్ 10 లో చేపడుతున్న సర్వేను జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటీడీఏ పీఓ ఖూబ్ గుప్తా, సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్‌తో కలిసి పరిశీలించారు. ఉట్నూర్‌లో సర్వే వివరాలను ఎంపీడీఓ రాం ప్రసాద్, ఎంపీఓ మహేశ్‌లను వివరాలు తెలుసుకున్నారు. ఇంటింటికి వేస్తున్న స్టిక్క రింగ్ పరిశీలించి ప్రజలతో మాట్లాడారు.



## బాధపడకమ్మ..!

- ■ గోదావరిలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన కుటుంబసభ్యుల్లో మరొకరి మృతదేహం గుర్తింపు..
- ■ బాధితురాలిని ఓదార్చిన నిర్మల్ ఎస్పీ
- ■ వడ్డీ వ్యాపారస్తులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హామీ..

## కొనుగోలు కేంద్రాల్లోనే మద్దుతు ధర

- ■ రైస్ మిల్లర్లు తాలు పేరుతో కోతలు పెట్టొద్దు
- ■ పలు చోట్ల పత్తి, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే




## నిబంధనలు పాటించాలి

- ■ హోటల్, రెస్టారెంట్ల వ్యాపారులు నిబంధనలు ఉల్లంఘిస్తే సీజ్ చేస్తాం..
- ■ నిర్మల్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ప్రత్యూష హెచ్చరిక..






# పథకాల అమలు సమర్ధవంతంగా నిర్వహించాలి

- ప్రభుత్వ సమీకృత పథకాల అమలు సమర్థవంతంగా నిర్వహించాలి
- పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ
- జిల్లా అభివృద్ధికి సమన్వయంతో పని చేయాలి
- ఎమ్మెల్యేలు, అధికారులతో జిల్లా అభివృద్ధి సమన్వయ, పరిరక్షణ కమిటీ సమీక్షా సమావేశం

**మంచిర్యాల, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రభుత్వ సమీకృత పథకాల నిర్వహణ సమర్ధవంతంగా చేపట్టాలని దిశ చైర్మన్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ కుమార్ దీపక్, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, డీఆర్‌డీవో కిషన్‌లతో కలిసి దిశ (డిస్టిక్ డెవలప్‌మెంట్ కోఆర్డినేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ) జిల్లా అభివృద్ధి సమన్వయ పరిరక్షణ కమిటీ త్రైమాసిక సమావేశానికి హాజరయ్యారు. ఎంపీ మాట్లాడుతూ జాతీయ రహదారి 163లో భాగంగా ప్యాకేజీ 1లో 83 శాతంతో 31.4 కిలోమీటర్లు, ప్యాకేజీలో 2లో 9.8 కిలోమీటర్లు మొత్తం 164 ఎకరాల సేకరణ ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. ఎన్‌హెచ్ 363లో 42 కిలోమీటర్ల మంచిర్యాలలో జిల్లాలో పూర్తయి మెయిటెన్స్‌లో ఉందని, ఎన్‌హెచ్ 63లో భాగంగా 4వ దశలో 35 కిలోమీటర్లకు లక్షెట్టిపేట నుంచి మంచిర్యాల వరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. బొక్కల గుట్ట నుంచి మంచిర్యాల వరకు ఉన్న రోడ్డను మార్చి లోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలోని 17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 4 పట్టణ ఆరోగ్య కేంద్రాలు, 3 బస్తీ దవాఖానాలు, వంద పల్లె దవాఖానాలు, 149 ఆరోగ్య ఉపకే ంద్రాలు, 651 ఆశా కార్యకర్తల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలందిస్తున్నామన్నారు. నేషనల్ హెల్త్‌మిషన్ కింద సబ్ సెంటర్లు అలోకేషన్‌కు రూ. 11 కోట్లు అవసరం ఉందని తెలిపారు. అభ్యర్థుల అవసరాలకు అనుగుణంగా సదరం శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు చేస్తున్నామన్నారు. ఆరు అంగన్‌వాడీ కేంద్రాలను అప్‌గ్రేడేషన్‌కు ప్రతిపాదనలు పంపగా 2 పూర్తయ్యాయని తెలిపారు. రైతుల సంక్షేమానికి ఈ సీజన్‌లో 326 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో 2024-25లో ఇప్పటి వరకు 93,932 మంది కూలీలకు పనులు, స్వయం సహాయక సంఘాల సభ్యులతో ఇందిర మహిళ శక్తిలో భాగంగా కిరాణం, సైకిల్ షాప్, మీసేవ, క్యాంటీన్‌లను ఏర్పాటు చేశామన్నారు. ఇందిరమ్మ ఇండ్లలో భాగంగా రెండు విడతల్లో 2,216 రెండు పడక గదుల ఇండ్లను మంజూరు, ఇందులో 1,206 పూర్తి కాగా 96 ఇండ్లు పురోగతిలో ఉన్నాయన్నారు. సంబంధిత అధికారులు పాల్గొన్నారు.






# కలెక్టరేట్ ఎదుట పంచాయతీ కార్మికుల దీక్ష

**ఆదిలాబాద్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, కార్మికుల పాలిట మరణ శాసనంలా ఉన్న మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. గురువారం గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట టెంట్ వేసుకొని ఒకరోజు దీక్ష చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ హోరెత్తించారు. ముందుగా సీఐటీయూ కార్యాలయం నుండి ర్యాలీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న మాట్లాడుతూ.. కార్మికులకు ప్రమాద భీమా, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలను కల్పించాలని, కారోబార్, బిల్ కలక్టర్ లకు స్పెషల్ స్టేటస్ ఇవ్వాలని, విధి నిర్వహణలో మరణించిన కార్మికులకు పది లక్షల రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు జరిగిన నిరవధిక సమ్మె సందర్భంగా ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాలేదన్నారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా, నిరవధిక సమ్మె సందర్భంగా కార్మికుల టెంట్ ల దగ్గరకు వచ్చి పై సమస్యల పరిష్కారం కోసం ఇచ్చిన హామీలు ఈ కాలంలో పరిష్కరించలేదని అన్నారు. ముఖ్యమంత్రి మొదలు మంత్రి సీతక్క, కమీషనర్ తదితరులకు గత 11 నెలల కాలంలో పదుల సంఖ్యలో కలిసి వినతి పత్రాలు ఇచ్చామని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో ఒక రోజు సమ్మె చేశామని, కలక్టరేట్ ల ముందు సుమారు ఆరు సార్లు ధర్నాలు చేశామని, అయినప్పటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏ ఒక్క సమస్య పరిష్కరించలేదని అన్నారు. మంత్రిని కలిసిన ప్రతి సందర్భంలో ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు కాలేదన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కిరణ్, గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు డి.గంగన్న, దుబాక రమక్క, నర్సమ్మ టి.గంగన్న పాల్గొన్నారు.




# ఆత్మహత్యకు వేధింపులే కారణం



- సూసైడ్ నోట్లో వెల్లడి
- వడ్డీ వ్యాపారి భయంతో ఆత్మహత్యకు పాల్పడిన వైనం
- తల్లి వాంగ్మూలంతో బయటపడ్డ తతంగం
- కేసు నమోదు, పోలీసులు దర్యాప్తు

**బాసర, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

నిజామాబాద్ జిల్లా, న్యాల్కల్ గ్రామానికి చెందిన ఓ కుటుంబం బాసరలో గోదావరి నదిలో ఆత్మహత్యకు ప్రయత్నించారు. వ్యాపారి ఇచ్చిన అప్పు వల్ల తీవ్రంగా వేధింపులు పొందుతున్న వీరు కుటుంబంతో కలిసి ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. తల్లి క్షేమంగా బయటపడగా, కూతురు గల్లంతై శవంగా లభించింది. పోలీసులు ఈ ఘటనపై విచారణ జరుపుతున్నారు. బాసరలోని గోదావరి నదికి వచ్చిన న్యాల్‌కల్ గ్రామానికి చెందిన ఒక కుటుంబం బుధవారం సాయంత్రం ఆత్మహత్యకు ప్రయత్నించింది. వీరు బాసర అమ్మవారి దర్శనానికి వస్తూ గోదావరి వద్ద చెక్ పోస్ట్ వద్ద స్కూటీపై వచ్చి, వంతెన నుండి దూకినట్లు స్థానికులు గమనించారు. క్షేమంగా బయటపడ్డ తల్లి అనురాధ, వారు వడ్డీ వ్యాపారి రోషన్ వికాస్ చేత వేధింపులు పడుతూ, అప్పుల బాధతో ఈ ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులకు వివరించారు. 1.8 లక్షల రూపాయలు తీసుకున్నప్పటికీ, రోషన్ వికాస్ చక్రవడ్డీతో 3 లక్షల వరకు అప్పు చేశారు. డబ్బు చెల్లించకపోతే తమ కూతురు పూర్ణిమను తరిమేస్తానని బెదిరించిన ఆయన, ఈ వెన్నుపోటు కారణంగానే కుటుంబం ఆత్మహత్యకి పాల్పడినట్లు తల్లి వెల్లడించారు. పోలీసులు సూసైడ్ నోట్‌లో ఈ సంఘటనకు కారణమైన వేధింపులను రాసివేసినట్లు గుర్తించారు. ముధోల్ సిఐ మల్లేష్, బాసర ఎస్సై గణేష్ కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.

## టెన్త్ విద్యార్థులను ఇంగ్లీష్‌లో
# ప్రావీణ్యులుగా తీర్చిదిద్దాలి



**ఆదిలాబాద్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

స్థానిక ప్రభుత్వ బాలక్ మందీర్ పాఠశాలలో పదవ తరగతి ఇంగ్లీష్ సబ్జెక్ట్ కాంప్లెక్స్ మీటింగ్‌లో జిల్లా పాలనాధికారి రాజర్షి షా పాల్గొని స్థానిక ప్రభుత్వ బాలక్ మందీర్ పాఠశాలలో గురువారం రాబోయే పదవ తరగతి పరీక్షలకు సంబంధించిన ప్రత్యేక కాంప్లెక్స్ మీటింగ్ ఏర్పాటు చేసిన సందర్భంగా జిల్లా పాలనాధికారి రాజర్షి షా ఆకస్మికంగా సందర్శించి కాంప్లెక్స్ టీచర్స్ సమావేశంలో పాల్గొని వారితో మాట్లాడి పదవ తరగతి ఇంగ్లీష్ బోధిస్తున్న వారు హాజరు అయినారు రిసోర్స్ పర్సన్ ను గుర్తించి వారికి బోధించే విధానం గురించి చెప్పడం జరిగింది పిల్లలు ఇంగ్లీష్ సబ్జెక్టులో తప్పకుండా పాస్ అయ్యే విధంగా వారికి మంచి బోధన ఇవ్వాలని, దీనికి సంబంధించిన మూడు భాగాలు విభజించడం జరిగిందనీ, ఎస్సే ఎగ్జామ్ నిర్వహించడం జరిగిందనీ దాంట్లో రిజల్ట్ ప్రకారము పిల్లలను ఏబిసి విభాగాలుగా గుర్తించి, వచ్చే నాలుగు నెలల పాటు ఉదయం సాయంత్రం స్పెషల్ క్లాసులు నిర్వహించడం జరుగుతుందనీ, సి క్యాటగిరి పిల్లల పైన ఎక్కువ శ్రద్ధ వహించి, ప్రీవియస్ ప్రశ్నపత్రాలలో వచ్చిన ప్రశ్నలను ఒకటి రెండు మార్కుల ప్రశ్నలకు మంచి మార్కులు వచ్చేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా లాంగ్వేజ్ సబ్జెక్టులు అభ్యసించే దీపికలను రిసోర్స్ పర్సన్స్ తయారు చేసుకుని ప్రతి ఒక్క స్కూల్‌కి ఒక కాపీ పంపిస్తే ఉత్తీర్ణ శాతం పెరిగే అవకాశం ఉంటుందని అన్నారు. జిల్లా లెవెల్ లో మీటింగ్ జరిపి డీఈవో స్కూల్ హెచ్ఎం టీచర్స్ పిల్లలకు నాలుగు నెలల సమయం మాత్రమే ఉన్నది కావున పిల్లల తల్లిదండ్రులు పిల్లలను తప్పకుండా పాఠశాలకు పంపాలనీ, పిల్లలు మంచిగా చదివి మంచి మార్కులు తెచ్చుకుంటే భవిష్యత్తులో పై చదువులలో మంచి అవకాశాలు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ ప్రణీత, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సమాన భావాలు కలిగి ఉండాలన్నదే
# స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్దేశ్యం

**ఆదిలాబాద్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

సేవదాస్ విద్యమందిర్, స్కౌట్ అండ్ గౌడ్స్ డైమండ్ జూబ్లీ ఉత్సవాలను గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భారత స్కౌట్ అండ్ గైడ్స్ 75 ఫౌండేషన్ డేలో జిల్లా పాలనాధికారి రాజర్షి షా జ్యోతి ప్రజ్వలన గావించి, జెండా ఆవిష్కరణ గావించారు. అనంతరం మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్, సెలబ్రేషన్ లో డీఈఓ, సంబంధిత అధికారులు, జిల్లా ట్రైనింగ్ కమిషనర్, పిల్లలందరికీ 75వ ఫౌండేషన్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యంగా పిల్లల పర్సనాలిటీ డెవలప్మెంట్, పిల్లలందరూ సమాన భావాలు కలిగి ఉండాలి కులంపరంగా గాని జాతి పరంగా గాని వర్గ భేదాలు లేకుండా అసమానతలు లేకుండా పిల్లలు సమాన భావాలు కలిగి ఉండాలన్న ఆ ఉద్దేశ్యమే ఈ స్కౌట్స్ అండ్ గైడ్స్ అని అన్నారు. విద్యార్థులు అన్ని రకాలుగా ఎదగాలంటే ఇది ఒక మంచి మార్గం అని అన్నారు. అందరూ సమానమే అని మనం తెలుసుకుంటు కులం పరంగా జాతి పరంగా జెండర్ పరంగా అభిప్రాయా భేదాలు లేకుండా అందరూ సమానమే అని ఒక ప్రతిజ్ఞ చేసుకొని సొసైటీలో ఎలా ఉండాలో తెలుసుకోవచ్చునని ఆన్నారు. మీ వైస్ ప్రెసిడెంట్ కొన్ని సమస్యలు చెప్పడం జరిగిందనీ, మీ యొక్క సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తాననీ తెలిపారు.అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీఈఓ ప్రణీత, , వైస్ ప్రసిడెంట్ కాంచనవల్లి రత్నాకర్, కన్నం మోహన్ బాబు జిల్లా ట్రెజరర్, సీనియర్ స్కౌట్ మాస్టర్ రాములు, మున్సిపల్ కమిషనర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.





## పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

### తేమ విషయంలో రైతులు సహకరించాలి
### బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్..

**బోథ్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

మండలంలోని సోనాల గ్రామంలోని శ్రీగురు సాహెబ్ చందా జిన్నింగ్‌లో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతును శాలువాతో సన్మానించి పత్తితో వచ్చిన ఎడ్ల బం డికి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ రైతులకు తేమ విషయంలో అధికారులు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా సీసీఐ అధికారులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## కుచులాపూర్ శివారంలో స్మశాన వాటికను ఏర్పాటు చేయద్దు



**బోథ్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

మండలంలోని కూచులపూర్ గ్రామ శివరాంలో స్థానిక వెంకటేశ్వర మందిరం దగ్గర సాయినగర్ వాసుల కొరకు ఏర్పాటు చేయనున్న స్మశాన వాటిక ను అక్కడ ఏర్పాటు చేయొద్దని, వెంటనే ఆ సర్వే పనులను ఆపి వేయాలని కూచులపూర్ గ్రామ అభివృద్ధి తరుపున తహసీల్దార్ సుభాష్ చంద్రకు వినతి పత్రం అందించారు. లేకపోతే కుచులాపూర్ గ్రామస్తులు అందరం కలిసి ఆందోళన చేపడుతామని అన్నారు. సర్వే చేస్తున్న భూభాగంలో మా ఊరి పొలిమేర దేవత ఉంది అని అక్కడ ఆనవయితిగా ప్రతి సంవత్సరం దసరా రోజు పూజలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సోము భోజరెడ్డి, మాజీ సర్పంచ్ చంద్రమోహన్, మల్లయ్య, సిరిపురం దాసు, స్వామి, చిలకూరి నారాయణ రెడ్డి,రమేష్, దత్తు బిక్క నారాయణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అదనపు గదులు మంజూరు చేయండి



**ఉట్నూర్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

లక్కారం జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఐదు తరగతి గదులు మంజూరు చేయించాలని కోరుతూ గురువారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు నివాసంలో లక్కారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆశన్న ఉపాధ్యాయులు కలిసి వినతిపత్రం ఇచ్చారు. పాఠశాలలో తరగతి గదులు సరిపోక ఇబ్బందుల అవుతుందని ఈ పాఠశాలలో ఎక్కువ మంది గిరిజన విద్యార్థులు ఉన్నారని వారు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందించి తగు హామీ ఇచ్చారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆశన్న, శ్యాముల్ పాల్గొన్నారు.

## విద్యార్థులు మంచి మార్కులు సాధించేందుకు కృషి చేయాలి



### ఆదిలాబాద్ కలెక్టర్ రజర్షా షా

**ఆదిలాబాద్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

రాబోయే పదో తరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థులకు మంచి మార్కులు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజార్షి షా ఉపాధ్యాయులను ఆదేశించారు. గురువారం స్థానిక ప్రభుత్వ బాలక్ మందిర్ పాఠశాలలో పదవ తరగతి ఇంగ్లీష్ సబ్జెక్ట్ కాంప్లెక్స్ సమావేశాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు.ఇందులో పదవ తరగతికి ఇంగ్లీష్ బోధిస్తున్న వారు ఎంత మంది హాజరయ్యారనీ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్‌ను గుర్తించి వారికి బోధించే విధానం గురించి తెలియజేసిన జిల్లా కలెక్టర్ పిల్లలు ఇంగ్లీష్ సబ్జెక్ట్ లో తప్పకుండా పాస్ అయ్యే విధంగా చూస్తూనే..వారికి మంచి బోధన ఇవ్వాలని,దీనికి సంబంధించిన మూడు భాగాలు విభజించి, ఎస్సే ఎగ్జామ్ నిర్వహించారు.దీని రిజల్ట్ ప్రకారం పిల్లలను ఏ,బి,సి విభాగాలుగా గుర్తించి, వచ్చే 4 నెలల పాటు ఉదయం సాయంత్రం ప్రత్యేక క్లాసులు నిర్వహించాలని ఆదేశించారు. సి క్యాటగిరి పిల్లలపై ఎక్కువ శ్రద్ధ వహించాలన్నారు. జిల్లా విద్యాధికారి ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సూచనలు చేయాలని కోరారు. డీఈవో ప్రణీత, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

**ఇచ్చోడ, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

ఇచ్చోడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ నరేందర్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు .ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర రికార్డులను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులోఉంటూ సేవలను అందించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిసరాలను పరిశీలించి వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట డిప్యూటీ శ్రీధర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కిరణ్, అలేఖ్య,ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఉన్నారు.



# చంటిపిల్లలతో కలెక్టరేట్ ఎదుట నిరసన



**ఆదిలాబాద్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

గిరిజన సంక్షేమ శాఖలోని ఆశ్రమ పాఠశాలలు, పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఏఎన్ఎలంకు 10 నెలల పెండింగే వేతనాలు విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ఏఎన్ఎం లు తమ చంటిపిల్లల్ని ఎత్తుకొని నిరసన తెలియజేశారు. ముందుగా సీఐటీయూ కార్యాలయం నుండి ర్యాలీగా తరలివచ్చి సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ మాట్లాడుతూ.. గిరిజన సంక్షేమశాఖ పరిధిలోని ఆశ్రమపాఠశాలలు, పోస్టుమెట్రిక్ వసతిగృహాల్లో సమారు 500 మంది ఔట్ సోర్సింగ్ ఏఎన్ఎంలుగా పనిచేస్తున్నారన్నారు. ఏఎన్ఎంలు 24 గంటలు వసతిగృహాలకు పాఠశాలలకు అందుబాటులో ఉండి ఆదివాసీ విద్యార్థులకు వైద్య ఆరోగ్య సేవలు అందిస్తూ కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారని వీరికి సెలవులులేవని, వారాంతపు పం డుగ సెలవులు ఇవ్వాడంలేదన్నారు. ఎలాంటి అత్యవసరం వచ్చిన ఒక రోజు కూడా సెలవు ఇవ్వకుండా, వేతనాల్లో కోతలు విధిస్తున్నారన్నారు. కనీసం వీరికి ఉండడానికి వసతి సౌకర్యాలు కూడా సరిగా వుండటం లేదన్నారు. వేతనాలలో పిఎఫ్, ఇఎస్ఐల కటింగ్ విషయంలో సరైన సమాచారం ఇవ్వడం లేదని. వేతనాలు గత 10 నెలలుగా నెలలుగా పెండింగ్లో ఉన్నాయని అగ్రిమెంట్ ప్రకారం మూడు నెలలు వేతనాలు అడ్వాన్గా చెల్లించాల్సిన కాంట్రాక్టర్లు సైతం వేతనాలు చెల్లించడంలేదన్నారు. పెండింగ్లో ఉన్న బకాయి వేతనాలు చెల్లించాలని, వేతనాలు ప్రతినెల 5వ తేదీ లోపు చెల్లించాలని, థర్డ్ పార్టీ కాంట్రాక్టర్ నుండి కాకుండా డిపార్ట్మెంట్ ట్రెజరీ ద్వారా నేరుగా చెల్లించాలని డిమాండ్ చేశారు. వేతనంతో కూడిన వారాంతపు, పండుగ సెలవులు ఇవ్వాలని అలాగే గుర్తింపు కార్డులను ఇవ్వాలన్నారు. పిఎఫ్ ఇఎస్ ఐడబ్బులు సకాలంలో చెల్లించాలన్నారు. ఇఎస్ఐ కార్డులు ఇవ్వాలని పిఎఫ్ ఎకౌంట్ నెంబర్ల వివరాలు ఉద్యోగులకు తెలియ జేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అగ్గిమల్ల స్వామి, ఏఎన్ఎం యూనియన్ నాయకులు కమల కామేశ్వరి, జంగుబాయి, శ్యామ్ సుందర్, హంస ఉన్నారు.

## ప్రతి ఇంటిని సర్వే చేయాలి

**తలమడుగు, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేను గ్రామంలోని ప్రతి ఇంటిని సర్వే చేయాలని ఎంపీడీవో చంద్రశేఖర్ కోరారు.సమగ్ర సర్వేలో భాగంగా గురువారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సర్వే పనులను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు సమగ్ర కుటుంబ సర్వేనం పకడ్బందీగా. నిర్వహించాలన్నారు ముఖ్యంగా గ్రామంలోని ప్రతి ఇంటి వివరాలను ముందస్తుగా. నమోదు చేసుకొని ఇంటి వద స్టిక్కర్ అతికించాలన్నారు సరుకులు ఇలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే అధికారుల సంప్రదించాలని సూచించారు.. ఇందులో ఎంఈఓ వెంకట్రావు పాఠశాల ఉపాధ్యాయులు బిఆర్ఎస్ పార్టీ జీల నాయకురాలు కాటి పెల్లి సునీత రెడ్డి పంచ సెక్రటరీ గజానంద్ ఎనిమినేటర్లు పాల్గొన్నారు.



విలేకరులు కావలెను

ప్రజా సమస్యలే అజెండాగా అక్షరాలు సంధించే సామర్థ్యం ఉన్న పాత్రికేయులు కావలెను. తెలుగులో రాయగల సమర్థత సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు..
ప్రభాత సమాచారం మీకు సరైన వేదిక.

ఆదిలాబాద్ జిల్లాలో ఈ క్రింది ప్రాంతాల్లో రిపోర్టర్లు కావలెను

ఆదిలాబాద్ రూరల్, జైనాథ్, గుడిహత్నూర్, మావాల, సిరికొండ, నేరడిగొండ బజార్‌హత్నూర్, ఇంద్రవెల్లి, ఉట్నూర్, నార్నూర్, తాంసి, భీంపూర్ తలమడుగు, బేల

ప్రభాత సమాచారం ఆదిలాబాద్ Digital Edition

ఆసక్తి ఉన్నవారు
9440977660, 9110718194
నెంబర్‌కు ఫోన్ చేసి, వాట్సాప్‌లో
మీ బయోడేటాను పంపండి.

ప్రభాత సమాచారం Digital Edition
మంచిర్యాల జిల్లా వార్తలు
TELANGANA TELUGU DAILY

# కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

జన్నారం, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)

వరి ధాన్యం కొనుగోలు సాఫీగా జరిగేలా ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపడుతోందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనస భ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. గురువారం జన్నారం మండలం ఇంధనపల్లి గ్రామంలో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. సన్నవడ్లపై రైతుల ఖాతాల్లో 500 రూపాయల బోనస్ వేస్తామని తెలిపారు. రైతులు తమ ధాన్యంను బాగా అరబెట్టాలని, 17 తేమ శాతం మించకుండా చూడాలని సూచించారు. రైతులు తమ పంటలను కొనుగోలు చేసే సమయంలో తమ వెంట పట్టా పాస్ బుక్, బ్యాంక్ పాస్ బుక్, ఆధార్‌కార్డు జిరాక్స్ ప్రింటర్ తీసుకొని రావాలన్నారు. పట్టా పాస్ లేని రైతులు ఏఈఓ అధికారి వద్ద రైతు ధ్రువీకరణ పత్రాన్ని వెంట తీసుకో వచ్చి తమ పంటలను అమ్మాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.





## 108లో ప్రసవం.. తల్లి బిడ్డ క్షేమం

తాండూర్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)

108 వాహనంలో గర్భిణీ ప్రసవించి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. కుమురం భీం జిల్లా తిర్యాని మండలం చోపిడి గ్రామానికి చెందిన ఆత్రం భీమాబాయి కి శుక్రవారం ఉదయం పురిటి నొప్పులు మొదలయ్యాయి. కుటుంబ సభ్యులు వెంటనే 108కి సమాచారం అందించారు. గ్రామానికి 108 వాహన సిబ్బంది వెళ్లి పురిటి నొప్పులతో బాధపడుతున్న తల్లిని వాహనంలో బెల్లం పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో తాండూరు మండలం బోయపల్లి గ్రామం వద్ద ఆడ బిడ్డను ప్రసవించింది. 108 ఈఎంటీ ఎంతో చాకచక్యంగా వ్యవహరించి సుఖ ప్రసవం చేశారు. అనంతరం తల్లి బిడ్డను బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వాహనంలో ప్రసవం చేసి తల్లిని బిడ్డను కాపాడిన 108 వాహనం ఈఎంటి పరశురాం, పైలెట్ సంతోష్‌కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## టీడీపీ సభ్యత్వ నమోదు ప్రారంభం



బెల్లంపల్లి, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)

బెల్లంపల్లి పట్టణంలోని టిడిపి కార్యాలయంలో గురువారం టిడిపి నాయకులు టి.మణి రామ్ సింగ్, ఎన్.ఏడుకొండలు ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మని రామ్ సింగ్ మాట్లాడుతూ.. బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఎన్టీ రామారావు టిడిపి పార్టీని స్థాపించారన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో పరుగు పందెం ద్వారా 35 వేల నుండి 40 వేల వరకు నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించారన్నారు. తెలుగు దేశం పార్టీ ప్రవేశపెట్టిన రూ.100 సభ్యత్వ నమోదు చేసుకుంటే వారికి 5 లక్షల ప్రమాద బీమాతో పాటు రూ.10వేల మట్టి ఖర్చులకు, విద్య వైద్య సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థిని సైకిల్ అందజేత

జన్నారం, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)

మండలంలోని మురిమడుగు పాఠశాలకు చెందిన విద్యార్థికి మంచిర్యాలకు చెందిన హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో గురువారం రోజున సైకిల్ ను పంపిణీ చేశారు. దూర ప్రాంతం నుండి వచ్చే విద్యార్థులకు హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో మరిన్ని సైకిళ్లను పంపిణీ చేస్తామని హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు అజయ్ కుమార్ హెల్పింగ్ హాండ్స్ వారిని అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజన్న, కొమరయ్య, తిరుపతి, సురేష్ కుమార్, వినోద్ కుమార్‌పాల్గొన్నారు.



ఓటింగ్ శాతం పెంచడంలో కృషిచేసిన

## మీడియా ప్రతినిధులకు అవార్డులు



మంచిర్యాల, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)

2024 సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో పోలింగ్ శాతాన్ని పెంపొందించడంలో మీడియా నిర్వహించిన పాత్ర గుర్తించి అవార్డులు అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. 2004 సంవత్సరం ఎన్నికలలో ఓటింగ్ శాతాన్ని పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషించిన ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ టెలివిజన్ మీడియా, ఎలక్ట్రానిక్ రేడియో మీడియా, ఆన్లైన్ (ఇంటర్నెట్) సోషల్ మీడియా ప్రతినిధులకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అవార్డు ప్రధాన ఉత్సవం జరుగుతుందని తెలిపారు. జిల్లా పరిధిలోని సంస్థలు, ప్రతినిధులు తాము చేపట్టిన అవగాహన కార్యక్రమాలు, శిబిరాల పూర్తి వివరాలతో నామినేషన్లు సమర్పించాలని, ఈనెల 25వ తేదీన రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపించడం జరుగుతుందని తెలిపారు.

విదేశాలలో పని చేసేందుకు

## దరఖాస్తు చేసుకోవాలి

జిల్లా ఉపాధి కల్పనా అధికారి

మంచిర్యాల, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)

విదేశాలలో పనిచేయుటకు అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) ఒక రిజిస్టర్ ఏజెన్సీ నుండి అర్హత, నైపుణ్యం కలిగిన సెమీ స్కిల్డ్ కార్మికులకు విదేశాలలో ఉపాధి కల్పించడం జరుగుతుందని, అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. టామ్ కామ్ వివిధ దేశాలలో వివిధ ప్రభుత్వ, ప్రైవేటు రంగ ఏజెన్సీ లతో భాగస్వామ్యం కుదుర్చుకుందని, ప్రస్తుతం జర్మనీలో అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. యుటిలిటీ వాహనాలు, కమర్షియల్ వాహనాల కోసం ఆటోమోటివ్ టెక్నీషియన్ల ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తున్న, ప్రముఖ ఆటోమోటివ్ వాహన బ్రాండ్లతో 3 నుండి 5 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలని, వాహన మెకట్రానిక్స్ లో బ్యాచిలర్ డిగ్రీ / సంబంధిత రంగంలో కనీసం 3 సంవత్సరాల అనుభవంతో డిప్లొమా కలిగి ఉండాలని, 20-40 వయసు ఉండాలని తెలిపారు. అభ్యర్థులకు జర్మన్ భాష శిక్షణను ఎ1, ఎ2, బి 1, బి2 స్థాయిలకు అనుగుణంగా సౌకర్యం కల్పిస్తుందన్నారు.

## సీఎంఆర్ఎఫ్ పథకం పేదలకు వరం



ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

జన్నారం, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)

సీఎంఆర్ఎఫ్ పథకం వల్ల పేదలకు ఆర్థికంగా ఎంతో మేలు జరుగుతుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం జన్నారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలోరూ. 10 లక్షల 40 వేల 500 విలువ గల 50 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఆపద సమయంలో సీఎం ఆర్ఎఫ్ ఎల్ఓసీ పథకం ద్వారా రోగి ఆపరేషన్ కు అయ్యే ఖర్చును వెంటనే మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకం వల్ల పేద ప్రజలకు ఆర్థికంగా మేలు చేకూరుతుందని పేర్కొన్నారు.

**ఆదివాసీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి..**

రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీ గిరిజనుల సంక్షేమానికి ప్రత్యేక కృషి చేస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. జన్నారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలోరూ. 1లక్ష 95 వేల విలువ గల13 దండారి ఉత్సవాల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆదివాసులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగ దండారి అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దండారి ఉత్సవాల నిర్వహణకు ప్రతి దండారికి రూ. 15 వేల చొప్పున అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దండారి ఉత్సవాలకురూ. 1కోటి 50 లక్షలు మంజూరు చేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల పటేళ్లు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట

ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్
ప్రైమరీ హెల్త్ సబ్ సెంటర్‌కు శంకుస్థాపన



జన్నారం, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)

రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తోందని ఖానాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. గురువారం జన్నారం మండలంలోని ధర్మారం గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న నూతన ప్రైమరీ హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపడుతుందన్నారు. ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ దవాఖానాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందేలా ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యశాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
ప్రజా సమస్యలే అజెండాగా అక్షరాలు సంధించే
సామర్థ్యం ఉన్న పాత్రికేయులు కావలెను. తెలుగులో రాయగల
సమర్థత సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు..
ప్రభాత సమాచారం మీకు సరైన వేదిక.
మంచిర్యాల జిల్లాలో ఈ క్రింది ప్రాంతాల్లో రిపోర్టర్లు కావలెను
మంచిర్యాల, నస్పూర్, లక్షెట్టిపేట, దండేపల్లి, హాజీపూర్,
చెన్నూరు, బెల్లంపల్లి, కాసిపేట, తాండూరు, భీమిని, నెన్నెల,
వేమనపల్లి, భీమారం, కోటపల్లి, జైపూర్, మందమర్రి, జన్నారం
ప్రభాత సమాచారం ఆదిలాబాద్ Digital Edition
ఆసక్తి ఉన్నవారు
9440977660, 9110718194
నెంబర్‌కు ఫోన్ చేసి, వాట్సాప్‌లో
మీ బయోడేటాను పంపండి.

ప్రభాత సమాచారం Digital Edition
తెలంగాణ తెలుగు దినపత్రిక
కుమరం భీం జిల్లా వార్తలు
TELANGANA TELUGU DAILY

https: epaper.prabhathasamacharam.com

# సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బంధీగా నిర్వహించాలి

## సర్వేలో ఎటువంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి - కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

సమగ్ర కుటుంబసర్వేను పకడ్బంధీగా నిర్వహించా లని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లాలోని ఆసిఫాబాద్ పట్టణంలోని సందీప్‌నగర్ లో కొనసాగుతున్న సర్వేను అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర కుటుంబసర్వే కార్యక్ర మంలో కుటుంబసభ్యుల వివరాలు ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లు ప్రత్యేకఅధికారులు సమన్వయంతో పనిచే యాలన్నారు.



సర్వేప్రక్రియలో భాగంగా కేటాయిం చిన ఎన్యుమరేషన్ బ్లాక్‌ల ప్రకారం ఇళ్లను సందర్శించి కుటుంబ వివరాలను నిర్ణీతనమునాలో స్పష్టంగా నమోదు చేయాలన్నారు. సర్వేచేసిన ప్రతిఇంటికి మార్క్ చేయాలని తెలిపారు. సర్వే ముందు రోజు ఏ ప్రాంతంలో సర్వే నిర్వహిస్తారో సంబంధిత కుటుంబసభ్యులకు సమ చారం అందించాలని, ఇంటి యజమానులు అవసరమైన పత్రాలతో హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాల న్నారు. ప్రభుత్వం నిర్ణయించిన గడువు తేదీలోగా సర్వే పూర్తిచేసే విధంగా అధి కారులు సమన్వయంతో పనిచే యాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ భుజంగరావు, పాల్గొన్నారు.

## సర్వే ప్రక్రియలో వివరాలు స్పష్టంగా నమోదు చేయాలి

### కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా

**కాగజ్‌నగర్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియలు కుటుంబ సభ్యుల వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా అన్నారు. గురువారం జిల్లాలోని కాగజ్‌నగర్ పట్టణంలోని ఓల్డ్ కాలనీలో కొనసాగుతున్న సర్వే ప్రక్రియను మున్సిపల్ కమిషనర్ అంజయ్య తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమంలో కుటుంబ సభ్యుల వివరాలు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, ప్రత్యేక అధికారులు సమన్వయంతో పని చేయాలని, సర్వే ప్రక్రియలో భాగంగా కేటాయించిన ఎన్యుమరేషన్ బ్లాక్ ల ప్రకారం ఇండ్లను సందర్శించి కుటుంబ సభ్యుల వివరాలను నిర్ణీత నమూనాలో స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన గడువు తేదీలోగా సర్వే ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

### తుడుందెబ్బ నాయకులు రాస్తారోకో



**వాంకిడి, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

వాంకిడి గిరి జన ఆశ్రమపాఠశాలలో విద్యార్థినుల అనారోగ్యానికి కారకులైన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని తుడుం దెబ్బ నాయకులు మండలకేంద్రంలో అంతర్రాష్ట్ర రహదారిపై ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ప్రధానకార్య దర్శి కోట్నాక విజయ్ మాట్లా డుతూ వారంరోజుల నుంచి విద్యార్థినులు అస్వస్థతకు గురవుతున్నా ఉన్నతాధికారులు ఇప్పటివరకు బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విచారకర మన్నారు. హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్సపొందుతూ విద్యా ర్థినులకు ఏదైనాజరిగితే సంబంధిత అధికారులు బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఆశ్రమపాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థినులు అస్వస్థతకుగురైతే ఇంటి నుంచి తీసుకువచ్చిన ఆహారపదార్థాల వల్ల అస్వస్థతకు గురైనట్లు అధికారులు, సిబ్బంది పేర్కొనడం ఏమిటని ప్రశ్నించారు. బాధ్యులపైచర్యలు తీసుకోకపోతే పెద్దఎత్తున ఆందోళనచేపడుతామన్నారు. కార్యక్రమంలో రాము, రాంషా, రాజు, భీంరావు పాల్గొన్నారు.

### గంజాయి సాగు చేస్తున్న వ్యక్తికి

# 10 సంవత్సరాల జైలు శిక్ష

**ఆసిఫాబాద్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

గంజాయి సాగు చేస్తున్న కేసులో నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష మరియు లక్ష రూపాయల జరిమానా విధిస్తూ అసిఫాబాద్ జిల్లా సెషన్ కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి ఎంవి రమేష్ తీర్పు ఇచ్చారు. జైనూర్ సీఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం అసిఫాబాద్ జిల్లా సిర్పూర్ యు మండలం పగిడి గ్రామనికి చెందిన ఆత్రం అమృత రావు అను వ్యక్తి తన వ్యవసాయ క్షేత్రంలో గంజాయిని సాగు చేస్తున్నట్లు ఉన్న సమాచారం మేరకు తేది: 12.10.2021 న అప్పటి జైనుర్ ఎస్సై విష్ణు వర్ధన్ తనిఖీ చేయగా గంజాయి మొక్కలు లభ్యమయ్యాయి. జేనూర్ సీఐ హనూక్ అతనిపై ఎన్డీపీస్ చట్టం ప్రకారం కేసు బుక్ చేసి కోర్టులో హాజరుపరచగా పిపి జగన్మోహన్రావు సాక్షులను విచారించగా నేరం చేసినట్టు రుజువు కావడంతో నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్షచ 1,00,000 రూపాయలు జరిమాన విధిస్తూ జిల్లా జడ్జ్ తీర్పు ఇవ్వడం జరిగింది. కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన ప్రస్తుత అసిఫాబాద్ డిఎస్పి కరుణాకర్ , జైనూర్ సిఐ రమేష్, ఎస్సై రామకృష్ణ, కోర్టు అసిఫాబాద్ డివిజన్ లైజనింగ్ ఆఫీసర్ రామ్ సింగ్, కోర్ట్ సిబ్బందిని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు అభినందించారు.

## ధ్రువపత్రాల జారీ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

**కన్నెపల్లి, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

వివిధ ధ్రువపత్రాలకు అందిన దరఖాస్తులను పరిశీలించి నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. సర్టిఫికెట్లను త్వరగా జారీ చేయాలని సూచించారు. ధరణి పోర్టల్‌లో అందిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. విద్యార్థినులకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించి సూచనలు చేశారు. నాణ్యమైన భోజనం అందించాలని, అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని సూచించారు. మండల ప్రజాపరిషత్, పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. తహసీల్దార్ శ్రావణ్ కుమార్, ఏపీవో శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి : ఎంఈఓ సునీత

**బెజ్జూర్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**



బెజ్జూరు మండలంలోని మర్దిడి ప్రభుత్వ పాఠశాలను గురువారం మండల విద్యాధికారి శ్రీమతి సునీత మేడం గారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ పరిశీలించారు. ఎఫ్ ఆర్ ఎస్ సిస్టం ద్వారా విద్యార్థుల హజారు నమోదు చేయాలన్నారు. టీచర్లు ప్రభుత్వ నిబంధన మేరకు సమయపాలన పాటించి సక్రమంగా విధులకు హాజరు కావాలని సూచించారు మధ్యాహ్న భోజనం మెనూ పాటించాలన్నారు. పూర్తి స్థాయిలో విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యాల చూడాలన్నారు. ఆమె వెంట పి అర్ పి శ్రీనివాస్ తదితరులున్నారు.

# మొబైల్, ఇంటర్నెట్ సేవలు విస్తరించాలి

### కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ఇంటర్నెట్ లేని మారుమూల గ్రామాల్లో మొబైల్, ఇంటర్నెట్ సేవలు విస్తరించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీతో కలిసి బీఎస్ఎన్ఎల్ టీ ఫైబర్,పంచాయతీ రాజ్,రోడ్డు భవనాలు, జిల్లా గ్రామీణాభివృద్ధి, సివిల్ సప్లై అధికారులతో మొబైల్ ఇంటర్నెట్ సేవలు విస్తరణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ప్రభుత్వ అందించే అనేక పథకాలు ఇంటర్నెట్ తో ముడిపడి ఉన్నాయని, మొబైల్ ఇంటర్నెట్ సేవలు లేకపోతే జిల్లాలోని పలు గ్రామాల్లోని పేదలకు రేషన్ బియ్యం తో పాటు, పెన్షన్ లాంటి పథకాల అమలులో జాప్యం జరుగుతోందని చెప్పారు.ఇంటర్నెట్ లేని గ్రామాల్లో మొబైల్ ఇంటర్నెట్ సేవలు విస్తరించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చు పేర్కొన్నారు. మొబైల్ టవర్ ఏర్పాట్లకు స్థానికంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.భారత ఎన్నికల



అధికారి ఆదేశాల మేరకు 9,10న రెండు రోజులు ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో బిఎల్ వోలు 18 ఏళ్లు నిండిన వారిచే ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టాలని సూచించారు.

విలేకరులు కావలెను
ప్రజా సమస్యలే అజెండాగా అక్షరాలు సంధించే సామర్థ్యం ఉన్న పాత్రికేయులు కావలెను. తెలుగులో రాయగల సమర్థత సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు..
ప్రభాత సమాచారం మీకు సరైన వేదిక.
కుమ్రంభీం జిల్లాలో ఈ క్రింది ప్రాంతాల్లో రిపోర్టర్లు కావలెను
సిర్పూర్(టి), చింతలమానేపల్లి, కౌటాల, పెంచికల్‌పేట్, సిర్పూర్, దహేగాం, నార్నూర్, గాదిగూడ, జైనూర్, కెరమెరి, సిర్పూర్(యు),లింగాపూర్, తిర్యాణి, వాంకిడి, రెబ్బెన
ప్రభాత సమాచారం ఆదిలాబాద్ Digital Edition
ఆసక్తి ఉన్నవారు
9440977660, 9110718194
నెంబర్‌కు ఫోన్ చేసి, వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

ప్రభాత సమాచారం Digital Edition
నిర్మల్ జిల్లా వార్తలు
PRABHATHA SAMACHARAM
TELANGANA TELUGU DAILY

# పౌర సేవల ధ్రువీకరణ పత్రాల ప్రక్రియ పూర్తిచేయాలి

■ నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

పౌర సేవల ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశం మందిరంలో రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పౌర సేవలకు గుర్తింపు పత్రాల జారీలో ఆలస్యం చేయకూడదన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ దరఖాస్తు పత్రాలను వెంటవెంటనే పరిశీలించాలని తెలిపారు. మండలాల వారిగా పెండింగ్‌లో ఉన్న పౌర సేవల గుర్తింపు పత్రాల దరఖాస్తులు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తుల వివరాలను తహసిల్దారులను అడిగి తెలుసుకున్నారు. మండలాలకు సంబంధించిన పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు, ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వీటికి సంబంధించిన కోర్టు కేసు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఉండే విధంగా చూడాలన్నారు. ఇప్పటికే అన్ని మండలాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు తెలిపారు. తహసిల్దార్లంతా క్షేత్రస్థాయిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు. అన్ని మండలాల పరిధిలో గల ప్రభుత్వ భూములకు సంబంధించిన వివరాలను అందజేయాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత అధికారులతో భూముల సర్వే నిర్వహించి హద్దులను నిర్ణయించాలని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, కార్యాలయ పర్యవేక్షకులు సూర్యారావు, ఈడీఎం నదీమ్, అన్ని మండలాల తహసిల్దార్లు, రెవెన్యూ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఫిర్యాదుదారులతో బాధ్యతగా వ్యవహరించాలి




**కడెం, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

ఠాణాకు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించి భరోసానివ్వాలని డీఎస్పీ గంగారెడ్డి అన్నారు. గురువారం వార్షిక తనిఖీ లో భాగంగా కడెం పోలీస్ స్టేషన్‌ను నిర్మల్ డీఎస్పీ గంగా రెడ్డి సందర్శించి, రికార్డులను పరిశీలించారు. అనంతరం ఇటీవల నమోదైన కేసులు,వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్లో రికార్డుల నిర్వహణ,పోలీస్ స్టేషన్ ఆవరణ,పోలీస్ స్టేషన్ నిర్వహణ బాగుందని ఎస్ఐ, సిబ్బందిని అభినందించి ప్రతిభ కనబర్చిన పలువురు పోలీస్ స్టేషన్ సిబ్బందికి రివార్డ్‌లు అందజేసి అభినందించాడు. కార్యక్రమంలో ఖానాపూర్ సీఐ సైదారావు, కడెం ఎస్సై ఎమ్. కృష్ణ సాగర్ రెడ్డి పాల్గొన్నారు.

## పూర్ణిమ మృతదేహం గుర్తింపు

**బాసర, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ఒక కుటుంబం అప్పులబాధ తాళలేక బాసర గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకున్న విషయం తెసిందే. అయితే తండ్రి వేణు మృత దేహం బుధవారం గజ ఈతగాళ్లు బయటకు తీయగా, వారి కూతురు పూర్ణిమ మృతదేహం గురువారం బయటపడింది. జాలర్లు, గజ ఈతగాళ్ల సహాయంలో తీవ్ర గాలింపు చర్యలు చేపట్టారు. ఉదయం నుంచి పోలీసులు గోదావరి నదిలో గాలింపు చర్యలు చేపట్టగా సాయంత్రం మృతదేహంను గుర్తించి వెలికి తీశారు. పోస్టుమార్టం కోసం భైంసా ఏరియా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం




**కడెం, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, రైతుల గురించి ఆలోచించే ఏకైక ప్రభుత్వం తమదని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. గురువారం నిర్మల్ జిల్లా కడెం మండలంలోని ఉడుంపూర్ గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ గ్రేడ్ వరిని క్వింటాలుకు రూ.2320 77 సాధారణ గ్రేడ్ వరి రూ.2300 కనీస మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవ్వదని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దే పంటలను అమ్మాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుమ్మల మల్లేష్ యాదవ్, జిల్లా నాయకుడు తరి శంకర్, కాంగ్రెస్ నాయకులు జొన్నల చంద్రశేఖర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## 310 కిలోమీటర్లు పాదయాత్ర చేస్తున్న భవాని భక్తులు..

**భైంసా, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

బైంసా నుండి మహారాష్ట్రలోని ప్రసిద్ధ తుల్జాపూర్ వరకు గురువారం భవాని అమ్మవారి భక్తులు పాదయాత్ర చేపట్టారు. పట్టణానికి చెందిన భవాని భక్తుడు లఖన్ భయ్యా బృందంతో గుజిరి గల్లిలోని తన నివాసం నుంచి యాత్రను ప్రారంభించారు. దాదాపు 310 కిలోమీటర్ల మేర యాత్రవుంటుందని, ఇప్పటికే 21 సంవత్సరాలుగా యాత్ర కొనసాగుతుందని భక్తులు తెలిపారు.

# రాహుల్ గాంధీపై విమర్శలు సరికాదు



**నిర్మల్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేత పార్లమెంట్ సభ్యుడు రాహుల్ గాంధీ పై వాఖ్యలు సిగ్గుచేటని నిర్మల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పొద్దుటూరి సతీష్ రెడ్డి అన్నారు. ఆయన కడెంలో కాంగ్రెస్ నేతలతో కలిసి గురువారం విలేకరుల సమక్షంలో మాట్లాడుతూ పది ఏండ్లు కాంగ్రెస్ పార్టీలో ఉన్న మహేశ్వర్ రెడ్డికి రాహుల్ గాంధీతో కలిసి పాదయాత్ర చేసినపుడు ఆయన కులం గుర్తుకు రాలేదా అని ఎద్దేవా చేశారు. బీజేపీ పార్టీలో చేరుతేనే కులం మతం గుర్తుకు వస్తాయా అని ఇంకోసారి రాహుల్ గాంధీ ఫ్యామిలీ గురించి కానీ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారి గురించి కానీ మాట్లాడే అర్హత లేదని మాట్లాడితే సహించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు పడిగెల భూషణం టి. రమేష్ రెంకల శ్రీనివాస్ మల్లేష్ యాదవ్ బొడ్డు గంగన్న కుమార్ లక్ష్మన్ సలీమ్ రాజేశ్వర్ రెడ్డి రహీమ్ తిరుపతి రెడ్డి షేరిపోద్దీన్ ధర్మయ్య సత్యం చారి తదితరులు పాల్గొన్నారు.

# ఆశోక్ కుమార్ మృతి సంతాపం తెలిపిన మున్సిపల్ చైర్మన్

**నిర్మల్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రిటైర్ ప్రిన్సిపాల్, నిర్మల్ క్లబ్ కోశాధికారి అయిన ఆర్. అశోక్ కుమార్ గురువారం ఉదయం మృతి చెందారు. ఆయన మరణంపై మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, నిర్మల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి, నివాళులు అర్పించారు. ఈశ్వర్ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, భగవంతుణ్ణి ప్రార్థిస్తూ, అశోక్ కుమార్ గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ వెంట పలువురు ఉన్నారు.



విలేకరులు కావలెను
ప్రజా సమస్యలే అజెండాగా అక్షరాలు సంధించే సామర్థ్యం ఉన్న పాత్రికేయులు కావలెను. తెలుగులో రాయగల సమర్థత సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు..
ప్రభాత సమాచారం మీకు సరైన వేదిక.
నిర్మల్ జిల్లాలో ఈ క్రింది ప్రాంతాల్లో రిపోర్టర్లు కావలెను
నిర్మల్ సిటీ, సోన్, లక్ష్మణచాంద, దిలావర్‌పూర్, నర్సాపూర్ (జి)
సారంగాపూర్, ఖానాపూర్, మామడ, కుంటాల
కుభీర్, బాసర, తానూర్, లోకేశ్వరం, పెంబి, దస్తూరాబాద్
ప్రభాత సమాచారం ఆదిలాబాద్ Digital Edition
ఆసక్తి ఉన్నవారు
9440977660, 9110718194
నెంబర్‌కు ఫోన్ చేసి, వాట్సాప్‌లో
మీ బయోడేటాను పంపండి.




# మార్కెట్ యార్డును తనిఖీ చేసిన కలెక్టర్

## మార్కెట్ యార్డులో తేమశాతం యంత్రాలను పరిశీలించిన కలెక్టర్

**ఆదిలాబాద్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని పత్తి మార్కెట్ యార్డ్‌లో పత్తి కోనుగోలు కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మార్కెట్ యార్డ్‌ను సందర్శించి పత్తి కోనుగోలును పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ సీసీఐ కేంద్రంలో ముఖ్యంగా రైతులు వారి కుటుంబంలో రక్త సంబంధీకులు ఎవరైనా వచ్చి కొనుగోలు చేయవచ్చునని, ఉదాహరణ కు లిస్టులో భార్య పేరు ఉంటే భర్త వచ్చి కొనుగోలు చేయడానికి అవకాశం ఉంటుందనీ, తల్లి పేరు మీద ఉంటే కుమారుడు కూడా వచ్చి కొనుగోలు చేసుకోవచ్చుని , దీనితో పాటు కౌలు రైతులకు కౌలు రైతు పహాని ఇవ్వడం జరుగుతుందనీ, కొనుగోలు చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటివరకు సిసిఐ 1253 రైతుల నుంచి కొనుగోలు చేయడం జరిగిందనీ ఆన్నారు. రైతుల పత్తిని ఆరబెట్టి కోనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని, జనవరి ఫిబ్రవరి వరకు కూడా కొనుగోలు కేంద్రం ఉంటుందన్నారు. సిసిఐ గాని అగ్రికల్చర్ అధికారులు మార్కెట్ అధికారులు ట్రాన్స్పోర్ట్ సంబంధించిన అధికారులు అందరూ అందుబాటులో ఉంటారని ఏమైన సందేహాలు ఉంటే కోనుగోలు కేంద్రంలో ఫ్లెక్సీ లో కంట్రోల్ నెంబర్స్ ఏర్పాటు చేయడం జరిగిందనీ వారికి ఫోన్ చేసి మీ యొక్క సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు. అనంతరం జిన్నింగ్ మిల్ ను ఆకస్మికంగా సందర్శించి పత్తికి సంబంధించిన యంత్రాలను పరిశీలించి జిన్నింగ్ మిల్ యజమాని బజరంగ్ లాల్‌ను అడిగి తెలుసుకున్నారు.

## ఉద్యానవన కేంద్ర నర్సరీని ప్రారంభించిన కలెక్టర్, పీఓ

**ఉట్నూర్ :** నూతనంగా ఏర్పాటు చేసిన గిరిజన ఉద్యానవన కేంద్ర నర్సరీని గురువారం ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఉట్నూర్ ఐటీడీఏపీవో కుష్బూ గుప్త ప్రారంభించారు. నర్సరీని పరిశీలించి తదితర విషయాల గురించి నర్సరీ నిర్వహణ అధికారి కారిచే పలు విషయాలు చర్చించారు. సమగ్ర కుటుంబ సర్వే పారదర్శకంగా నిర్వహించాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజ్యర్షిష అన్నారు. కలెక్టర్‌తో పాటు ఉట్నూర్ ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తాలు పుట్టలోని డోబిగల్లిలో ఎనిమినేటర్లు చేస్తున్న సమగ్ర కుటు-ంబ ఇంటింటి సర్వే ను పరిశీలించారు. సర్వే అధికారులు ఇంటికి అందించిన స్టిక్కర్ను పరిశీలించి సర్వే చేయాల్సిన తీరు గురించి మాట్లాడారు. సర్వేలో ఎలాంటి తప్పులు దొరలకుండా పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జామ్‌లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సారంగాపూర్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

జామ్ గ్రామంలో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఎఎంసి చైర్మన్ అబ్దుల్ హది తహశీల్దార్ శ్రీదేవితో కలసి ప్రారంభించి మాట్లాడారు. పండించిన పంట దళారులకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రలో అమ్మి క్వింటాల్ కు రూ. 2320/- మద్దతు ధర పొందాలన్నారు. ఆయన ఈ కార్యక్రమంలో మండల నాయకులు కరిపే విలాస్, మంతెన గంగారెడ్డి, శ్రావణ్ కుమార్, రాజు, లక్కడి కరుణ సాగర్ రెడ్డి, పాల్గొన్నారు.



# బోథ్ ఎంఈఓగా పోశెట్టి

**బోథ్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**



బోథ్ మండల విద్యాధికారిగా గర్ల్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కుమ్మరి పోశెట్టి నియమితులయ్యారు. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి నుండి నియామక ఉత్తర్వులు జారీ అయ్యాయి. కాగా గతంలో ఎంఈఓగా ఇక్కడ పని చేసిన పోశెట్టి పదవీ విరమణ పొందడంతో ఆయన స్థానంలో కుమ్మరి పోశెట్టిని నియమించారు. వీరు ఇద్దరు కూడా ఉన్నత విద్యావంతులు కూడా కనుగుట్ట గ్రామానికి చెందిన వారే కావడం విశేషం.

# టీయూటీఎఫ్ మహాసభలకు ఆర్జెడికి ఆహ్వానం

**ఆదిలాబాద్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలో ఈనెల 10వ తేదీన జరిగే తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఆరవ రాష్ట్ర మహాసభలకు అతిథిగా రావాలని వరంగల్ ఆర్జేడి సత్యనారాయణ రెడ్డిని ఆహ్వానించారు. గురువారం జిల్లా పర్యటనకు వచ్చిన ఆయనను డీఈఓ కార్యాలయంలో టీయూటీఎఫ్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మహాసభలకురావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు.



# చెకుముకి పోటీలు..

**ఆదిలాబాద్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

జ్ఞాన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెకుముకి పరీక్షను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారిణి ప్రణిత అన్నారు. గురువారం పట్టణంలో పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ కు సంబంధించిన ప్రశ్నాపత్రాలను డీఈఓ చేతులమీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ.. శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం కోసం జనవిజ్ఞాన వేదిక చేస్తున్న కృషిలో భాగంగా విద్యార్థి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పరీక్ష పాఠశాల స్థాయిలో అలాగే నవంబర్ 21వ తేదీన మండల స్థాయిలో, డిసెంబర్ 28వ తేదీన జిల్లాస్థాయిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రస్థాయి డిసెంబర్ 14, 15, 16 తేదీలలో పట్టణంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్ష నిర్వహిణకు ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అలాగే మండల విద్యాధికారులు కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ నిర్వాహకులకు సహకరించాలన్నారు.



# అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్‌ను తనిఖీ చేసిన ఎస్పీ




**బోథ్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

మహారాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో బోథ్ మండలంలోని ఘన్‌పూర్ అంతరాష్ట్ర చెక్ పోస్ట్‌ను ఆదిలాబాద్ ఎస్పీ గౌస్ ఆలం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎన్నికల్లో ప్రభావితం చేసే డబ్బు, మద్యం, ఇతర బహుమతి వస్తువులను రవాణా కాకుండా 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలని సిబ్బందికి సూచించారు. చెక్ పోస్ట్ నందు ఫారెస్ట్ రెవెన్యూ పోలీస్ ఎక్సైజ్ అధికారులు విధులను నిర్వర్తిస్తూ ఉంటారని తెలిపారు. చెక్ పోస్ట్ వద్ద ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు.

# ప్రాణాలు పోతేగాని స్పందించరా..?

**భీమిని, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

భీమిని మండలంలోని పలు గ్రామాల్లో రహదారులపై ఇరువైపులా ముళ్ళ పొదలు కమ్ముకు పోవడం తో రహదారులు ప్రమాదకరంగా మారాయి. దీంతో వాహనదారులు రహదారి వెంట వెళ్లాలంటే ప్రాణాన్ని గుప్పిట్లో పెట్టుకొని వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. మండలంలోని జగ్గయ్యపేట గ్రామం నుండి పెద్ద పేట గ్రామం వరకు రహదారికి ఇరువైపులా ముళ్ళ పొదలు గుబురుగా పెరిగి వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయం వెళ్లే రహదారి నుండి మామిడిపల్లె గ్రామం మీదుగా పెద్ద పేట గ్రామం వరకు రహదారి పొడవునా ముళ్ళ పొదలు ఏపుగా పెరిగాయి. అంతే కాకుండా మూల మలుపులు ఉండడంతో ఆదమరచి వాహనాలు నడిపితే ఇక అంతే అన్న చందంగా తయారయ్యాయి.

వాహనాలు వేగంగా నడిపిన రాత్రివేళ ఆదమరచి నడిపిన ముళ్ళ పొదల్లో పడే ప్రమాదం ఉంది. గ్రామస్తులు ఈ విషయంపై పలుమార్లు భీమిని, పెద్ద పేట గ్రామ కార్యదర్శికి చెప్పిన పట్టించుకోవడం లేదన్నారు. భీమిని కార్యదర్శి నేను వచ్చి పరిశీలించిన తర్వాత ఆలోచిద్దామని చెప్పినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. పెద్దపేట నుండి ఐకెపి కార్యాలయం వరకు రహదారి పై ముళ్లపొదలు ఇబ్బందికరంగా మారాయని కార్యదర్శికి తెలుపగా ముళ్ళపొదలు తొలగించేందుకు జిపి నిధులు లేవని ముందుగా డబ్బులు పెట్టుకోవాలని నెల రోజుల తర్వాత మీకు డబ్బులు ఇస్తామని తెలిపినట్లు గ్రామస్తులు అన్నారు. అధికారులు గ్రామాల వైపు కన్నెత్తి చూడటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ నిధులను అభివృద్ధి పనులకు వెచ్చించాల్సింది పోయి కార్యదర్శులు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గతంలో పెద్ద పేట గ్రామానికి వెళ్లే రహదారి పైన ఓ బొలెరో వాహనం ఎద్దు ను ఢీకొనడంతో ఎద్దు మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ద్విచక్ర వాహనాలు సైతం ప్రమాదాలకు గురైనట్లు ఇలాంటి ఘటనలు మచ్చుకు కొన్ని జరిగినట్లు చెప్పుకొచ్చారు.



ఉదయం వేళలో పాఠశాలకు విద్యార్థులను తీసుకువెళ్లేందుకు టాటా మ్యాజిక్, ఆటోల్లో వెళుతున్నప్పుడు ముళ్ళ పొదలు వాహనాల్లోకి రావడంతో వాహనంలో ఉన్న వారికి ముళ్ళ పొదల కొమ్మలు తగిలి గాయాలు అవుతున్నట్లు తెలిపారు. నిత్యం పంట చేల్లోకి వెళ్లే వారికి ఇబ్బందిగా ఉంటుందన్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు రహదారికి ఏపుగా పెరిగిన ముళ్లపదలను తీసివేసే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



# సం'క్షామ' హాస్టళ్లు

(ప్రభాత సమాచారం ఆదిలాబాద్ ప్రత్యేక ప్రతినిధి)

**■ ఉమ్మడి జిల్లాలో విద్యార్థులను వీడని ఫుడ్ పాయిజన్ ■ భయాందోళనకు గురవుతున్న విద్యార్థులు**
**■ ఇప్పటికే ఆరుగురు అధికారుల సస్పెన్షన్ ■ వాండికిలో కానరాని చర్యలు**
**■ వరుస ఘటనలు జరుగుతున్నా చోద్యం చూస్తున్న అధికారులు**
**■ అధికారుల పర్యవేక్షణ లోపం.. విద్యార్థుల పాలిట శాపం ■ అసౌకర్యాలతోనే ఆసుపత్రి పాలవుతున్న విద్యార్థులు**
**■ పది రోజుల్లోనే ఇద్దరు విద్యార్థుల మృతి ■ ఇంకా కోలుకోని ఆశ్రమ పాఠశాల విద్యార్థులు**

గురుకుల ఆశ్రమ పాఠశాలల్లో అధికారుల పర్యవేక్షణ నిర్వహణ లోపంతో విద్యార్థుల పాలిట శాపంగా మారింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గురుకులు. ఆశ్రమ పాఠశాలల్లో వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ సంఘాలతో విద్యార్థులు హడలెత్తి పోతున్నారు.గురుకుల ఆశ్రమ పాఠశాలలు అనగానే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు అందుతాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను గురుకుల. ఆశ్రమోన్నత పాఠశాలల్లో చేర్పించేందుకు ఎక్కువ మొగ్గు చూపుతున్నారు. కానీ ఈ మధ్య కాలంలో ఫుడ్ పాయిజన్ సంఘటనలు పిల్లల తల్లిదండ్రులు కలవర పడుతున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వారం వ్యవధిలో జరిగిన మూడు ఫుడ్ పాయిజన్ ఘటనల్లో 80 మంది విద్యార్థుల పైగా అస్వస్థతకు గురయ్యారు. ఇందులో ఒక్క కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని వాంకిడి గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులే 60 మంది పైగా ఉన్నారు. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందంటంతో హైదరాబాద్ నిమ్స్ తరలించగా మరికొందరిని ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, మంచిర్యాల ఆస్పత్రుల్లో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. పదిరోజుల కావస్తున్నా కోలుకోలేదు. నిర్మల్ జిల్లాలో ఓ విద్యార్థి మృతి చెందారు. మంచిర్యాల జిల్లాలో ఫుడ్ పాయిజన్‌లో12మంది విద్యార్థులు హాస్పిటల్ పాలయ్యారు.

**ఆరుగురు అధికారుల సస్పెన్షన్..**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలుర గురుకులలో 9వ తరగతి చదువుతున్న అయాన్ హుస్సేన్ మృతి చెందగా ఆ జిల్లా కలెక్టర్ సీరియల్ తీసుకొని నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేశారు. తాజాగా మంచిర్యాల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ 12 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన నేపథ్యంలో గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ డీటీడీవో,వార్డెన్ బుధవారం సస్పెండ్ చేశారు.

**వాంకిడిలో తుడం దెబ్బ ఆధ్వర్యంలో రాస్తారోకో..**

వాంకిడి గిరిజనఆశ్రమ పాఠశాలలో 64 మంది విద్యార్థులు అనారోగ్యానికి గురై హైదరాబాద్, మంచిర్యాల, కాగజ్ నగర్, ఆసిఫాబాద్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుత న్నారు. భోజనం వికటించి వాంతులు విరేచనాలు చేసుకుని అనారోగ్యంతో ఆసుపత్రిపాలైన ఘటన అధికార యంత్రాంగంలో అలజడి రేపింది. హైదాబాద్ నిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థులను మంగళవారమే ఇంచార్జి మంత్రి సీతక్క ప్రతిపక్ష నేత హరీష్ రావ్ సందర్శించి విద్యార్థుల పరిస్థితి పై ఆరా తీశారు. ఈఘటన మరువక ముందే బుధవారం తాజా మంచిర్యాల పట్టణం సాయికుంట గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 12మంది విద్యార్థులు వాంతులు విరేచనాలతో ఆసుపత్రి పాలయ్యారు మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అక్కడి భోజనం వికటించడం హాస్టల్‌లో అపరిశుభ్రత అసౌకర్యాల కారణంగానే బాలికలు అస్వస్థతకు గురవయ్యారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు సాయికుంట గిరిజన వసతి గృహంలో పరిశీలించి బాలికలు ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. తాగునీరు, ఆహారం నమూనాలు సేకరించారు. ఇంటివద్ద నుండి పచ్చడి తీసుకురావడం వల్ల విద్యార్థులు వాంతులు, విరేచనాలు చేసుకున్నట్లు కొందరు పేర్కొంటున్నారు. ప్రభుత్వం పిల్లల ఆరోగ్యం పట్ల ఆహార ం పంపిణీలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఫుడ్ పాయిజన్ కేసులు పెరుగుతున్నట్లు తెలుస్తుంది.

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని వాంకిడి గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగిన విషయం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. 60 మందికి పైగా విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. ఇందులో ముగ్గురు ఇంకా కోలుకోలేదు. ఫుడ్ పాయిజన్ జరిగి పది రోజులు కావస్తున్నా కలెక్టర్, ఐటీడీఏ పీవో బాధ్యులపై చర్యలు తీసుకోనే మాట అటుంచి, కనీసం ఫుడ్ పాయిజన్‌కు గల కారణాలను నేటికీ వెల్లడించలేదు. నాణ్యత లేని సరుకులతో ఫుడ్ పాయిజన్ జరిగిందని విద్యార్థినులు చెబుతున్నా.. కలెక్టర్, పీవో పట్టనట్లు వ్యవహరిస్తున్నారని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.

**పదిరోజుల్లో ఇద్దరు మృతి...**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని మహాత్మాజ్యోతి బాపూలే గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు భోజనం వికటించి ఆసుపత్రి పాలయ్యారు. షేక్ అయాన్ అనే తొమ్మిదో తరగతి విద్యార్థి పరిస్థితి విషమించి మృత్యువాత పడటంతో ఆర్డీఓతో పాటు అధికారులు హాస్టల్‌ను సందర్శించగా వసతీగృహం నిర్వహణ లోపం నిర్లక్ష్యం బట్టబయలైంది. ఈఘటనపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పందించి ప్రిన్సిపల్ సంతోష్ తోపాటు సంబందిత టీచర్ రమేశ్, పీఈటీ పెంటన్న, హెల్త్ సూపర్‌వైజర్‌ను సస్పెండ్ చేశారు. గత నెల 26వ తేదీన ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని గిరిజన వసతి గృహంలో తొమ్మిదో తరగతి చదువుతున్న గిరిజన బాలిక వాంతులు విరేచనాలతో బాదపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. హాస్టల్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే ఆదివాసీ బాలిక మృతి చెందిందని ఆదివాసీ సంఘాలు విద్యార్థుల తల్లిదండ్రులు రోడ్డెక్కి ఆందోళన చేశారు. ప్రభుత్వ బాలికల వసతి గృహాల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్లు, మూత్రశాలలు లేకపోవడం, ఉన్న చోట అధ్వాన్నంగా ఉండటం కూడ విద్యార్థులను అవస్థలపాలు చేస్తున్నారు. తాగునీటి కోసం ఆర్ఓ ప్లాంట్‌లు ఏర్పాటుచేసిన ఐటిడిఎ ఇంజనీరింగ్ అధికారులు పనులు చేపట్టకపోవడంతో ఆర్ఓ ప్లాంట్ల ప్రతిపాదనలు ప్రతిపాదనలకే పరిమితమయ్యాయి. వసతి గృహాల్లో రాజీవ్ బాల స్వస్థ పథకం కింద వైద్య బృందాలు తరుచూ చికిత్సలు అందించాల్సి ఉండగా వైద్యుల కొరత వేదిస్తోంది. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో 130 ఆశ్రమ పాఠశాలలు ఉండగా, 42వేల మంది విద్యార్థులు హాస్టళ్లలో చదువుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గిరిజన ఆశ్రమ పాఠశాలలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

## రైతులను ఇబ్బంది పెట్టొద్దు

**ఇచ్చోడ, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

వ్యవసాయ మార్కెట్ కార్యాలయంకు వచ్చే రైతులకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా వారు పండించిన పంటలను కొనుగోలు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఆవరణలో సోయా కొనుగోలు కేంద్రాని పరిశీలించారు. రైతుల వద్ద కొనుగోలు చేసిన సోయాను వెంటనే ఎగుమతి చేసుకోవాలని, రైతులు నాణ్యమైన విత్తనాలను తీసుకువచ్చి మద్దతు ధరలను పొందాలని తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కార్యాలయానికి వచ్చే రైతులకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా సిబ్బంది చూడాలన్నారు. వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలోని వసతులపై ఆయన రైతులను అడిగి తెలుసుకున్నారు. ఏలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.



వరకట్న వేధింపులు భరించలేక

## వివాహిత ఆత్మహత్య

**మామడ, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

వరకట్న వేధింపులకు భరించలేక వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుధవారం మామడ మండలంలో చోటుచేసుకుంది .మండలంలోని న్యూ లింగంపల్లి గ్రామానికి చెందిన దేవరశెట్టి వికాసిని(24) ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది .పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కమ్మర్ పల్లి గ్రామానికి చెందిన వికాసిని న్యూ లింగంపల్లి గ్రామానికి చెందిన నవీన్ తో 2019లో సంవత్సరంలో వివాహం చేయగా రూ. 3లక్షలు, రెండు తులాల బంగారాన్ని వరకట్నంగా ఇచ్చారు. కొద్ది రోజులు సంసారం సాఫీగా సాగింది.కొన్ని రోజుల నుంచి నవీన్ తన భార్యను అదనపు కట్నం రూ. 50,000 తీసుకురావాలని తరచుగా మానసికంగా,శారీరకంగా వేధించాడు .దీంతో కుటుంబ సభ్యులు అనేకమార్లు సర్ది చెప్పినా వినలేదు. వేధింపులు ఆగకపోవడంతో మానసికంగా అనేకసార్లు కృంగిపోయి ఆమె ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు చేసుకుంది. ఈ సంఘటన స్థలాన్ని డీఎస్పీ గంగారెడ్డి, తాసిల్దార్ సుధాకర్, సీఐ నవీన్ కుమార్ లు పరిశీలించారు. వికాసినికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సందీప్ పేర్కొన్నారు.

## 'ప్రభుత్వాన్ని బద్నాం చేయాలనే ప్రయత్నం'

**బోథ్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

ప్రజా ప్రభుత్వాన్ని బద్నం చేయడానికి రైతు ముసుగులో కుటిల ప్రయత్నాలు జరుగుతున్నాయని బోథ్ మార్కెట్ చైర్మన్ గంగారెడ్డి ఆరోపించారు. గురువారం బోథ్ వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతు మోహన్ రెడ్డి ఉద్దేశపూర్వకంగానే ప్రభుత్వాన్ని, అధికారులను బద్నాం చేయడానికి భయపెట్టడానికి పురుగుల మందు తాగుతానని నాటకం ఆడాడని అన్నారు. రైతులందరికీ సమన్యాయంగానే సొయా కొనుగోలు చేస్తున్నామని అన్నారు. లోడింగ్ సమస్య, సంచి కుట్టు మిషన్లు పనిచేయక లోడింగ్ ఆగిన విషయం రైతులకు తెలిసేనని కొందరు రైతు మోహన్ రెడ్డిని ఉసిగొల్పి క్రిమిసంహారక మందును కొనిపించి ఆత్మహత్యానికి ప్రేరేపించారని ఈ విషయం సదరు రైతు తెలిపాడని అన్నారు. మార్కెట్ యార్డ్ లో రైతులకు కావలసిన అన్ని వసతులు ఏర్పాటు చేశామని, ఓపికతో రైతులు తమ విలువైనపంటను అమ్ముకొని మద్దతు ధర పొందాలని సూచించారు, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా హమాలీ సమస్య రాకుండా చూసుకుంటామన్నారు. రైతు పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ విట్టల్, పిఎసిఎస్ సీఈవో గోలి స్వామి, రైతులు పాల్గొన్నారు.

## పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

**కుభీర్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

మండలంలోని పార్డి (బి )గ్రామంలోని గురువారం ఎల్బీఎం పాఠశాలలో రాష్ట్రీయ గ్రామీణ సంకల్పిత మిషన్, తెలంగాణ సాగర సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ యువజన సంఘం అధ్యక్షులు మార్క సురేష్ సాగర్ నవీన దంపతులు ఎల్బీఎం పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు ఉపాధ్యాయ లు చెప్పిన పాఠాలు శ్రద్ధగా విని మంచి ఫలితాలు తీసుకువచ్చి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదిలాబాద్ సగర సంఘ కోశాధికారి శంకర్,రఘునాథ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగిశెట్టి వెంకటేశ్వర్ సగర సంఘ సభ్యులు విట్టల్ ,పి.రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

ప్రభాత సమాచారం
MOVIE TIME

# పవర్ ఫుల్ రోల్ లో అనుష్క



టాలీవుడ్ నటి అనుష్క శెట్టి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ఘాటి. ఈ సినిమాకు వేదం, కంచె చిత్రాల దర్శకుడు జాగర్లమూడి కృష్ణ (క్రిష్) దర్శకత్వం వహిస్తున్నాడు. 4 ఏండ్ల నుంచి షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం గురువారంతో షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. అయితే అనుష్క పుట్టినరోజు సందర్భంగా ఆమెకి శుభాకాంక్షలు తెలుపుతూ ఘాటి నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. బాధితురాలు, క్రిమినల్, లెజెండ్. అంటూ అనుష్క పోస్టర్‌ని పంచుకున్నారు. ఈ పోస్టర్‌ను చూస్తుంటే.. అరుంధతి తర్వాత మళ్లీ అలాంటి పవర్‌ఫుల్ రోల్‌లో అనుష్క నటించబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ సినిమా గ్లింప్స్‌ను నేడు సాయంత్రం 4.05 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. కొండపొలం వంటి భారీ డిజాస్టార్ తర్వాత క్రిష్ దర్శకత్వంలో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి.

## జూన్ 5న థగ్ లైఫ్

లోకనాయకుడు కమల్‌హాసన్ హీరోగా దిగ్గజ దర్శకుడు మణిరత్నం దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'థగ్ లైఫ్'. 'నాయగన్' (నాయకుడు 1987) తర్వాత దాదాపు 37 ఏండ్ల తర్వాత వీరిద్దరి కాంబినేషన్ లో ఈ సినిమా రాబోతోంది. ఈ చిత్రంలో కమల్‌హాసన్ రంగరాయ శక్తివేల్ నాయకర్ అనే శక్తివంతమైన పాత్రలో నటిస్తుండగా.. త్రిష కథానాయికగా నటిస్తుంది. శింబు, అశోక్ సెల్వన్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం జూన్ 05న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి మేకర్స్ రీలీజ్ టీజర్‌ను విడుదల చేశారు. ఈ టీజర్ చూస్తుంటే.. కమల్ హాసన్ విశ్వరూపం, విక్రమ్ తర్వాత మళ్లీ అలాంటి పవర్‌ఫుల్ రోల్‌లో నటించినట్లు తెలుస్తోంది.



## ఓటీటీలోకి సీటాడెల్

సమంత నటించిన మోస్ట్ అవైటింగ్ వెబ్‌సిరీస్ 'సిటాడెల్: హనీ బన్ని'. యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ సిరీస్ రూపొందింది. ఇందులో సమంత హనీ పాత్రలో స్పై ఏజెంట్‌గా కనిపించనున్నారు. ఇటీవల దీని ట్రైలర్ విడుదల చేయగా మంచి ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది. బాలీవుడ్ ప్రముఖులు కూడా ప్రశంసలు కురిపించారు. వరుణ్ ధావన్ కీలక పాత్రలో రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సిరీస్ గురువారం అమెజాన్ ప్రైమ్‌లో రిలీజ్ అయ్యింది. ఈ సిరీస్‌లో కేకే మేనన్, సిమ్రాన్, సోహమ్ మజుందార్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు.

## దేవరకొండతో జాస్లీన్ రాయల్

సోషల్ మీడియా, ఓటీటీలు వచ్చిన అనంతరం సినిమాలలోని పాటలే కాకుండా ప్రైవేట్ ఆల్బమ్స్, సాంగ్స్ మంచి రెస్పాన్స్ తెచ్చుకుంటున్న విషయం తెలిసిందే. అలా సూపర్ హిట్ అయిన సాంగ్స్‌లో హీరియే ఒకటి. మలయాళం నటుడు దుల్కర్ సల్మాన్, జాస్లీన్ రాయల్ జంటగా నటించిన ఈ పాట యూట్యూబ్‌తో పాటు అన్ని మ్యూజిక్ యాప్స్‌లో ఛార్ట్ బస్టర్‌గా నిలిచింది. హీరియే పాటతో క్రేజ్ తెచ్చుకున్న జాస్లీన్ రాయల్ తాజాగా విజయ్ దేవరకొండతో కూడా ఒక ప్రైవేట్ ఆల్బమ్ చేయబోతున్నట్లు తెలుస్తుంది. రీసెంట్‌గా విజయ్ దేవరకొండ, దుల్కర్ సల్మాన్, జాస్లీన్ రాయల్ కలిసి దిగిన ఫొటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ఫొటో బయటికి వచ్చాకనే విజయ్ ఒక ప్రైవేట్ ఆల్బమ్ చేయబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. కాగా.. దీనికి సంబంధించి అధికారిక అప్‌డేట్ కూడా త్వరలోనే రానున్నట్లు తెలుస్తుంది.








## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను

# లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలి

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ - క్షేత్ర స్థాయిలో సర్వేను పరిశీలించిన కలెక్టర్

**నిర్మల్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఎటువంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం లక్ష్మణచందా మండలం పీచర గ్రామంలో అధికారులు నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో భాగంగా గృహ జాబితా నమోదు ప్రక్రియ తీరును అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్‌తో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతీ అధికారి తమకు కేటాయించిన సర్వే విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. సమయానికి సర్వే నిర్వహించు ప్రదేశానికి చేరుకొని, నిర్ణిత సమయంలో సర్వేను పూర్తి చేయాలన్నారు. గ్రామంలో గల ఎన్యుమారేషన్ బ్లాకు వివరాలు, సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమరెటర్లు, తదితర వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. ఎన్యుమరెటర్లు ఓపికగా సర్వే లక్ష్యాలను ప్రజలకు వివరించి, వారి వివరాలు సరిగ్గా నమోదు చేసుకోవాలన్నారు. సర్వేలో భాగంగా చేపట్టే గృహ జాబితా నమోదు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.

అంతకుముందు గ్రామంలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదన కలెక్టర్ (రెవిన్యూ) కిషోర్ కుమార్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియను అత్యంత పగడ్బందీగా నిర్వహించాలన్నారు. కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను కల్పించాలన్నారు. ధాన్యపు బస్తాలను తూకం వేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. అన్ని రకాల రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలని, రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేందుకు గాను వారి ఆధార్, బ్యాక్ పాస్ పుస్తకాల జిరాక్స్ కాపీలను తీసుకోవాలన్నారు. రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ, ప్యాడి క్లీనింగ్ యంత్రాల ద్వారా వరి ధాన్యాన్ని శుభ్రపరచడం ద్వారా తరుగు రూపంలో నష్టం రాదన్నారు. వరి కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఏవైనా సందేహాలు, ఫిర్యాదులు ఉన్నట్లయితే సహాయ కేంద్రానికి ఫోన్ ద్వారా సంప్రదించవచ్చునన్నారు. అదనపు ప్యాడీ క్లీనింగ్ యంత్రాల కొరకు రైతులు కలెక్టర్ కు విజ్ఞప్తి చేయగా, త్వరలోనే మరికొన్ని ప్యాడి క్లీనింగ్ యంత్రాలు సమకూరుస్తామని కలెక్టర్ రైతులకు హామీ ఇచ్చారు. అనంతరం పీచర జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, రుచి చూశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. భోజనానికి నాణ్యమైన సరుకులు, కూరగాయలను మాత్రమే వినియోగించాలన్నారు. పాఠశాల ఆవరణలోని కిచెన్ షెడ్ ని పరిశీలించి, కూరగాయలు, ఆకుకూరలను పెంచాలన్నారు. అనంతరం పొట్టపల్లి గ్రామంలోని వ్యవసాయ గోదామును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గోదాంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. షిఫ్టులవారీగా సిబ్బంది విధులు నిర్వహిస్తూ, గోదాంకు వచ్చిన ధాన్యపు వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. రిజిస్టర్ లను పరిశీలించి, ప్రతి రిజిస్టర్ ను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాలలో సిపిఓ జీవరత్నం, డీఎం సివిల్ సప్లయిస్ వేణుగోపాల్, డీఎస్ఓ కిరణ్ కుమార్, జిల్లా వ్యవసాయాధికారి అంజి ప్రసాద్, తహసిల్దార్ జానకి, ఎంపీడీఓ రాధ, ఎంపీఓ అమీర్ ఖాన్ పాల్గొన్నారు.

## మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

### ఫిషరీస్ డెవలప్మెంట్ ఆఫీసర్ విజయ్ కిరణ్ కర్



**ముథోల్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఫిషరీస్ డెవలప్మెంట్ ఆఫీసర్ విజయ్ కిరణ్ కర్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన ముథోల్ లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో మండలంలోని మత్స్యకారులకు చేప పిల్లలను ఎంపీడీవో శివకుమార్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 19 గ్రామ పంచాయతీ పరిధిలోని 69 చెరువుల్లో మత్స్యకారులకు 15 లక్షల 18 వేల చేప పిల్లలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. గ్రామాల్లో ఇంకా చెరువులు ఉంటే రెవెన్యూ అధికారుల నుండి ధ్రువీకరణ పత్రం తీసుకొని అందిస్తే వాళ్లకు సైతం వారం రోజుల్లో చేప పిల్లలను అందిస్తామన్నారు. ప్రభుత్వం నాణ్యమైన చేప పిల్లలను మత్స్యకారులకు అందించి వారి ఆర్థిక అభ్యున్నతికి తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సంఘం సభ్యులు ఫీల్డ్ మెన్ కె.రాజేందర్, మత్స్యకారులు పాల్గొన్నారు.

# బాధపడకమ్మ..! అండగా ఉంటాం

- ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన కుటుంబ సభ్యుల్లో మరొకరి మృతదేహం గుర్తింపు
- బాధితురాలిని ఓదార్చిన ఎస్పీ జానకి షర్మిల
- వడ్డీ వ్యాపారస్తులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హామీ



**నిర్మల్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

నిజామాబాద్ జిల్లా న్యాలకల్ నుండి వచ్చి బాసర గోదావరి నదిలో ఆత్మహత్యకు పాల్పడిన కుటుంబ సభ్యులను నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల గురువారం పరామర్శించారు. స్థానికుల సహాయంతో బతికిన భార్య అనురాధకు స్థానికంగా చికిత్స అందించి, మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. నిజామాబాద్ జిల్లా న్యాలకల్‌కు చెందిన భార్యా-భర్తలు, కూతురు ఆర్థిక ఇబ్బందులతో బాసర గోదావరి నదిలో ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ ఘటనలో కూతురు పౌర్ణిమ, తండ్రి వేణు మృతి చెందగా, భార్య అనురాధ స్థానికులు కాపాడారు. ఈ ఘటనపై స్పందించిన జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అనురాధను పరామర్శించి, బాధిత కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని తెలిపారు. వడ్డీ వ్యాపారస్తులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. బాధితురాలికి ఏవైనా కావాల్సిన సహాయం అందించాలని పోలీసు అధికారులకు ఆదేశించారు.

## తూకంలో తేడా ఉంటే వ్యాపారులపై చర్యలు తప్పవు

### తూనికలు-కొలతల శాఖ జోనల్ అధికారి విజయ సారథి

**ముథోల్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

వినియోగదారుల హక్కులను పరిరక్షించడంలో భాగంగా వ్యాపారస్తులు తూకంలో తేడాలు ఉంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తూనికలు -కొలతల శాఖ కరీంనగర్ జోనల్ అధికారి విజయ సారథి అన్నారు. గురువారం మండల కేంద్రమైన ముథోల్ లోని కిరాణా దుకాణాలు- స్వీట్ హోమ్ లలో డిజిటల్ తూకాలను పరిశీలించారు. ప్రత్యక్షంగా డిజిటల్ తూకాల్లో బాట్లు వేయగా తేడాలు రావడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. డిజిటల్ తూకాల్లో తేడాలు గుర్తించి నాలుగు కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారస్తులు తూకాల్లో మోసానికి పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా ప్రతి సంవత్సరం రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. వినియోగదారుల హక్కులను పరిరక్షించడంలో భాగంగా సంవత్సర కాలంలో రెండు పర్యాయాలు విస్తృతంగా తనిఖీలు నిర్వహించి తూకాల్లో మోసాలు గుర్తించి జరిమాన విధించడంతోపాటు చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. వ్యాపారస్తులు సైతం తనవంతు బాధ్యతగా తూకాలను ప్రతి సంవత్సరం నిర్ణీత వ్యవధిలో సరి చూసుకోవాలని పేర్కొన్నారు. తూనికలు -కొలతల అధికారులు వ్యాపార సముదాయాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్న విషయం తెలియడంతో వ్యాపారస్తులు తమ డిజిటల్ తూకాలను దాచుకున్నారు. వ్యాపారస్తులు తూకాలు మోసానికి పాల్పడితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.



## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**తాండూర్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

మండలంలోని రేపల్లెవాడలోని శ్రీరామ జిన్నింగ్ మిల్లులో సీసీఐ ద్వారా నిర్వహించే పత్తి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి పేర్కొన్నారు. గురువారం పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చే పత్తిలో 12 శాతం తేమ తక్కువగా ఉండేలా చూసుకోవాలని, చెత్తచెదారం లేని నాణ్యమైన పత్తిని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. రైతులు దళారులకు పత్తి విక్రయించి మోసపోవద్దన్నారు. పత్తి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకున్నారన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ముథోల్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం రోజు ప్రారంభించారు. మండలంలోని రూవ్వ, ఆష్ట, బ్రహ్మనగావ్ , తదితర గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభమైంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు వరి కేంద్రంలో ఏ గ్రేడ్ మొదటి రకం వరి క్వింటాల్కు 2320 రూపాయలు,బి గ్రేడ్ వరి క్వింటాల్కు 2300 ప్రభుత్వం చెల్లిస్తుందని నాయకులు వెల్లడించారు. వరి రైతులు పండించిన పంటలకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వము వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రైతులు ప్రైవేట్ వ్యాపార దగ్గర వెళ్లకుండా ధాన్యాన్ని వరి కొనుగోలు కేంద్రం వద్ద విక్రయించాలని సూచించారు. ఈ సందర్భంగా బైంసా మార్కెట్ చైర్మన్ ఆనందరావు పటేల్ ,సొసైటీ సంఘం అధ్యక్షుడు తీగల వెంకటేష్ గౌడ్ ,తాజా మాజీ సర్పంచులు బిజ్జూర్ రాంరెడ్డి ,నల్ల రమేష్, గౌతం స్థానిక నాయకులు రావుల శ్రీనివాస్ ముత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభాత సమాచారం Digital Edition
తెలంగాణ తెలుగు దినపత్రిక


# విద్యార్థులు లక్ష్యం వైపు పయనించాలి

■ క్రీడల్లో గెలుపు ఓటములు సహజం ■ రాష్ట్ర స్థాయి ఓవరాల్ చాంపియన్‌గా నిలిచిన భద్రాచలం
■ ఉట్నూర్‌కు రెండో స్థానం ■ క్రీడల కోసం 320 కోట్ల కేటాయింపు ■ జాతీయ స్థాయిలో రాణించాలి
■ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ■ ముగిసిన రాష్ట్ర స్థాయి గిరిజన క్రీడోత్సవాలు
■ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఖానాపూర్ ఎమ్మెల్యే






**ఉట్నూర్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

మూడు రోజుల పాటు ఉట్నూర్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి గిరిజన క్రీడోత్సవాలు గురువారం ముగిసాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు క్రిడల్లో తమ ప్రతిభను చాటారు.రాష్ట్ర స్థాయి ఓవరాల్ చాంపియన్ షిప్ ను భద్రాచలం దక్కించుకొగా ఉట్నూర్ కు రెండో స్థానం దక్కింది. కేబి కాంప్లెక్స్ లో నిర్వహించిన ముగింపు కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్, ఐటిడిఎ పిఓ ఖుష్బూ గుప్తా పాల్గొని విజేతలకు మెడల్స్,బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. క్రీడల వలన మేదో శక్తి పెరుగుతుందని, చదువుతో పాటు క్రీడల్లో రాణించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించాలని ఆకాంక్షించారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడా కారులు పోటీలలో తమ ప్రతిభను చాటారని, గెలుపొందిన వారు ఇక్కడే ఆగి పోకుండా జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీల లో పాల్గొని తమ సత్తా చాటాలని ఆన్నారు. అలాగే ఓడిపోయిన వారు నిరాశ చెందకుండా కష్టపడి తమ ప్రతిభను చాటుకోవాలని ఆన్నారు. మంత్రి సీతక్క ట్రైబల్ యాప్ ను ఇటీవలే లాంఛ్ చేశారని గుర్తుచేశారు. ఈ యాప్ ఆశ్రమ పాఠశాలలో, స్కూల్‌లో త్వరలో ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం విద్య, వైద్యం పై దృష్టి సారించిందని, విద్యార్థులు చదువులోనూ, ఆటల్లోనూ రాణించి అనుకున్న లక్ష్యాలను సాధించాలని ఆన్నారు. గిరిజన విద్యార్థులు గొప్ప లక్ష్యం పెట్టుకొని,ఆ లక్ష్యం వైపు ప్రయాణించాలని, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. రాష్ట్ర స్థాయి గిరిజన క్రీడోత్సవాల ముంగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాల కోసం రూ.320కోట్లు కేటాయించిందన్నారు. గిరిజన విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఆటల పోటీలలో గెలుపు ఓటములు సహజమని పేర్కొన్నారు.గెలిచిన విద్యార్థులు జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీలలో రాణించాలన్నారు. దేశంతో పాటు తల్లి తండ్రుల పేరును నిలబెట్టాలన్నారు. ఓడిన విద్యార్థులు కృంగిపోకుండా గొప్ప లక్ష్యం పెట్టుకొని, ఆ దిశగా పయనించాలన్నారు.అనంతరం వివిధ పోటీలలో గెలిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్, పిఓ, సబ్ కలెక్టర్ లు, అధికారులతో కలసి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు అధికారులు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు అంతర్జాతీయ స్థాయిలో గెలుపొందిన వాలీబాల్ క్రీడాకారుడు వరంగల్ జిల్లాకు చెందిన వెంకట నారాయణను సన్మానించారు.













మహిళల ఆర్థిక తోడ్పాటుకు

# ప్రభుత్వం కృషి

**ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



**ఉట్నూర్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

మహిళలను పారిశ్రామికవేతలుగా తీర్చిదిద్ది, ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళ శక్తి పథకాన్ని ప్రారంభించిందని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. గురువారం ఉట్నూర్ మండల కేంద్రంలోని కేబి కాంప్లెక్స్ లో ఇందిరా మహిళ శక్తి కోడి పిల్లల పెంపక కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కోడి పిల్లల పెంపక కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థిక పరిపుష్టిని సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిందన్నారు.మహిళా సాధికారీత దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందని,స్వయం సహాయక గ్రామ సమాఖ్య సంఘాలలోని మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఇందిరా మహిళ శక్తి పథకాన్ని ప్రారంభించిందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కేంద్రాలకు ప్రభుత్వం ఆర్థిక చేయూత నందిస్తుందన్నారు. మహిళలు ఇందిరా మహిళ శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకొని,ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. డిఆర్డిఓ సాయన్న, అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# సర్వేను పారదర్శకంగా చేయకపోతే చర్యలు తప్పవు



**ఉట్నూర్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేను పారదర్శకంగా చేయకపోతే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. గురువారం ఉట్నూర్ పట్టణంలోని వార్డ్ నెంబర్ 10 లో చేపడుతున్న సర్వేను జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటీడీఏ పీఓ ఖూబ్ గుప్తా, ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్ పరిశీలించారు. ఉట్నూర్ లో సర్వే వివరాలను ఎంపీడీఓ రాం ప్రసాద్, ఎంపీఓ మహేశ్ లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వే బ్లాక్ ల ప్రకారం వివరాలను అధికారులను అడిగారు. ఇంటింటికి వేస్తున్న స్టిక్కరింగ్‌లో పరిశీలించి, ప్రజలతో మాట్లాడారు. ఎన్యూమరేటర్ బ్లాక్ (ఈబీ) నెంబర్ లు బై(ఆబ్లిక్) వేయడం ఎంటని, ఎవరు చెప్పారని కలెక్టర్ అధికారులను అడిగారు. వెంటనే డీపీఓతో ఫోన్ లో మాట్లాడారు. ఈబీలలో బై వేయడంతో ఎంపీడీవోపై అసహనం వ్యక్తం చేశారు. తిరిగి నూతన నెంబరింగ్ లు వేయాలని ఆదేశించారు. సర్వే చేయడంలో నిర్లక్ష్యంగా ఉండకూడదన్నారు. సర్వే పరిశీలినకు వచ్చిన కలెక్టర్ కు మాజీ వార్డ్ మెంబర్ బొడ్డు లింగమ్మ నీరు, రోడ్డు, డ్రైనేజీ, ఇళ్ల సమస్యలపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కలెక్టర్ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కలెక్టర్ వెంట ట్రైనీ కలెక్టర్ అభిజ్ఞాన్ మాలవియ ఉన్నారు.

# ప్రారంభమైన ఛట్ పూజలు

**కాగజ్‌నగర్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**



పట్టణంలో గురువారం ఛట్ పూజలు ప్రారంభమయ్యాయి. బీహార్, జార్కండ్, ఉత్తర్‌ప్రదేశ్ వాసులు అధికంగా ఈ పూజలు చేస్తారు. ఎస్పీఎం నీటి కొలనులో దిగి గురువారం సాయంత్రం నుంచి సూర్యదేవుడికి పూజలు చేశారు. అనం తరం సూర్యదేవుడిని ఆరాధిస్తూ హారతులను పట్టారు. సూర్యా స్తమయం కాగానే తాము తెచ్చుకున్న ప్రసాదాలతో ఇంటికెళ్లారు. ఛట్ పూజల సందర్భంగా బాణసంచాను కాల్చి సంబ రాలు జరిపారు. దేశవ్యాప్తంగా పేరొందినది ఛట్ పూజ. ఈ పూజ చేసేవారు ఎంతో కఠిన నియమాలు పాటించాల్సి ఉం టుంది. గురువారం సాయంత్రం నుంచి దేశవ్యాప్తంగా ఛట్ పూజలు ప్రారంభమయ్యాయి. ఈ పూజలో ప్రధానంగా సూర్య భాగవానుడికి పూజలు చేస్తారు. ఈ ఛట్ పూజలు ప్రధానంగా ఉత్తర భారతీయులు అధికంగా చేస్తారు. భూమి మీద మనుగడ కల్పించిన సూర్య భాగవానుడికి కృతజతలు తలుపుతూ ఈ పూజలు చేస్తారు. ఈ పూజలు చేస్తే ఆయురారోగ్యాలు, ఆనందాలతో పాటు దీర్ఘకాలిక వ్యాధులు నయం అవుతాయని భక్తుల ప్రగాఢనమ్మకం. పాండవులు, ద్రౌపది ఛట్ పూజలు చేసినట్టు మహాభారతంలో కథనాలున్నాయి. ఈ పూజల్లో పాటించే పద్ధతుల్లో నహయ్ ఖాయ్ అంటే మొదటి రోజు భక్తులు శుద్ధి చేసిన నది లేదా తీరంలో స్నానం చేసి స్వచ్ఛతను పాటిస్తారు. లోహండా, ఖర్జా రెండోరోజు ఉపవాసం. సాయంత్రం చేసిన ప్రసాదం తీసుకుంటారు. సంధ్యా అర్ఘ్య మూడవ రోజు. సూర్యస్తమయానికి పూజచేసి, నది లేదా సరస్సు ఒడ్డున నెయి, నూనెతో దీపాలు, పండ్లను సమర్పించి సూర్య భగవా నుడిని ఆరాధిస్తారు. ఉషా అర్ఘ్య ఈ పూజలో చివరిరోజు అనగా వేకువ జామునే సూర్యదేవుడికి హారతి, పూజలు చేసి నైవేద్యాలు సమర్పించి పూజను ముగిస్తారు.



హోటళ్లు, రెస్టారెంట్ల వ్యాపారస్తులు

# నిబంధనలు పాటించాలి

**నిర్మల్, నవంబర్ 7 (ప్రభాత సమాచారం)**

హెూటల్, రెస్టారెంట్ల వ్యాపారస్తులు ప్రభుత్వ నియమాలు కచ్చితంగా పాటించాలని ఫుడ్ ఇన్ స్పెక్టర్ ప్రత్యూష అన్నారు. గురువారం సాయంత్రం స్థానిక మయూరి హోటల్‌లో హోటల్, రెస్టారెంట్, కిరాణా, మిఠాయిల దుకాణల యజమానులతో ఆమె అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫుడ్ ఇన్ స్పెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్క ఆహార పదార్థాల, తినుబండారాల, తయారీదారులు ప్రజలకు పరిశుభ్రమైన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. గడువు ముగిసిన ఆహార పదార్థాలు, వస్తువులు వాడినట్లు తెలిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నాణ్యమైన ఆహార పదార్థాలను అందించడం బాధ్యతగా తీసుకోవాలన్నారు. నాణ్యతలేని ఆహార పదార్థాలను, కల్తీ ఆహార పదార్థాలను విక్రయించకూడదని తెలిపారు. ఆహార పదార్థాల తయారీలో కృత్రిమ ఫుడ్ కలర్ వాడకూడదన్నారు. యజమానులందరూ ఆహార పదార్థ విక్రయ లైసెన్సులు కలిగి ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, హెూటల్, రెస్టారెంట్, కిరాణా, మిఠాయిల దుకాణల యజమానులు పాల్గొన్నారు.

